# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | శనివారం-19- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 53 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in




## రేవంత్ రెడ్డి దెబ్బకి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారు

- మూడోసారి అధికారంలోకి వచ్చి కేసీఆర్ కుటుంబం దోచుకోవాలని కలలు కన్నదని ఆరోపణ
- కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయాడన్న చామల
- కేటీఆర్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు ఆరోపించిన ఎంపీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దెబ్బకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకోవచ్చని కలలు కన్న కేసీఆర్ కుటుంబానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని అన్నారు.

మిగతా 2లో

# కేసీఆర్ శాపగ్రస్తుడు

## 2034 వరకు ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి



కొల్లాపూర్, (తెలంగాణ ముచ్చట్లు)

మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటాడు. తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు. కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం'' అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

## ఒవైసీ కళాశాలపై పదేపదే ప్రశ్నిస్తున్నారు

- హైడ్రాకు ఏ కళాశాల అయినా ఒక్కటేనన్న రంగనాథ్
- హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆవేదన
- సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదన్న రంగనాథ్

2లో




## నగరవాసులకు హైడ్రా హెచ్చరిక

- హైదరాబాద్‌లో కుండపోత వర్షం
  పలు ప్రాంతాల్లో నీటమునిగిన వీధులు
- జూబ్లీహిల్స్ నుంచి బాలానగర్ వరకు వర్ష బీభత్సం
- లోతట్టు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ – వాహనదారుల ఇబ్బందులు
- మెట్రో పిల్లర్ల కింద తలదాచుకుంటున్న ప్రజలు
- జీహెచ్‌ఎంసీ అప్రమత్తం – ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్న సూచన
- రాబోయే రెండు రోజులపాటు భారీ వర్షా ల హెచ్చరిక

2లో



## పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా

- జలవివాదంపై బండి సంజయ్ స్పందన.. రెండు రాష్ట్రాలకు న్యాయం చేస్తాం
- జలవివాదం కమిటీ పరిష్కారానికి కృషి చేస్తుందని స్పష్టీకరణ
- టెలిఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ ఆరోపణలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ వాదాలు ఒకటే.. బీజేపీ నేత తీవ్ర విమర్శలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయంపై నమ్మకం
- గ్రామీణ వ్యవస్థ దెబ్బతింది.. సర్పంచ్‌లే ప్రచారకర్తలు
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు తెలంగాణకు.. వ్యాగన్ ఫ్యాక్టరీ ప్రారంభం
- కేసీఆర్ కుటుంబంపై స్కాంలపై చర్యలు ఎందుకు లేవన్న ప్రశ్న

జనగామ, (తెలంగాణ ముచ్చట్లు):

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడిరచారు.

మిగతా 2లో



## చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించుకుంటే తప్పేముంది?

- చంద్రబాబు, రేవంత్ రెండు రాష్ట్రాలు ముఖ్యమంత్రులన్న జగ్గారెడ్డి
- ఇద్దరూ ఢిల్లీలో ఏం మాట్లాడారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా అని ప్రశ్న
- మమ్మల్ని కూడా ఫామ్ హౌస్ లో పడుకోమంటారా అని ఎద్దేవా



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.... ఇద్దరూ కూర్చొని ఇరు రాష్ట్రాల సమస్యలపై చర్చించుకుంటే తప్పేముందని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ది ఫామ్ హౌస్ పాలన అని.... రేవంత్ రెడ్డిది ప్రజాపాలన అని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసమే రేవంత్ రెడ్డి, మంత్రులు ఢిల్లీకి వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు, రేవంత్ ఢిల్లీలో ఏం మాట్లాడుకున్నారో బీఆర్ఎస్ నేతలకు కనిపించలేదా? కళ్లు దొబ్బాయా? అని ప్రశ్నించారు. బావబామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పట్ల బీఆర్ఎస్ నేతలకు బాధ్యత లేదని విమర్శించారు. మీరు ఫాంహౌస్ లోనే ఉంటున్నారని మమ్మల్ని కూడా ఫాంహౌస్ లోనే పడుకోమంటారా? అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇచ్చారని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాజభోగం అనుభవించి పదవి పోయేసరికి షాక్ లో ఉన్నారని అన్నారు. కేటీఆర్ కు పదవి లేదనే బాధ ఓవైపు, చెల్లెలి స్ట్రోక్ మరోవైపు ఉందని చెప్పారు.

## ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు

- హెచ్‌సీఏ స్కాం కేసులో సీఐడీ దర్యాప్తు ముమ్మరం
- ఉప్పల్ స్టేడియంలో సీన్ రీకన్‌స్ట్రక్షన్.. ఏ1 నిందితుడితో విచారణ
- హెచ్‌సీఏ కార్యాలయంలో సోదాలు.. నిందితులను శ్రీచక్ర క్లబ్‌కు తరలింపు
- పలు కీలక వ్యక్తులతో సీన్ రీకన్‌స్ట్రక్షన్‌కు సీఐడీ సిద్ధం

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

హెచ్‌సీఏ స్కామ్ కేసులో సీఐడీ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు నిర్వహిస్తోంది. హెచ్‌సీఏ అక్రమాల కేసులో నిందితుల సీన్ రీకన్‌స్ట్రక్షన్ జరుగుతోంది.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఒవైసీ కళాశాలపై పదేపదే ప్రశ్నిస్తున్నారు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




ఒవైసీ కళాశాలల విషయంలో పదేపదే తమను ప్రశ్నిస్తున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఏ కళాశాల అయినా ఒకటేనని ఆయన స్పష్టం చేశారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మానవహారం నిర్వహించారు. నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఒవైసీ కాలేజీల విషయంలో తమ నిర్ణయాన్ని చాలా స్పష్టంగా చెప్పామని, హైడ్రా సామాజిక కోణంలోనే పని చేస్తుందని అన్నారు. ఒవైసీ కళాశాలలను 201516లో నిర్మించారని, కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదని, నగరంలో 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ కాలేదని ఆయన అన్నారు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ జారీ చేశారని, 540 చెరువులకు పదేళ్ల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారని రంగనాథ్ వివరించారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రక్రియలో ఉన్న సమయంలో ఎవరికి తోచింది వారు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అనధికారిక నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు.

ఒవైసీ కళాశాలపైనే ఎందుకు అంత ఆసక్తి అని ఆయన ప్రశ్నించారు. హైడ్రాకు ఏ వర్గం కళాశాల అయినా ఒకటే అని స్పష్టం చేశారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆక్రమణల వెనుక చాలామంది పెద్దలు ఉన్నారని, వాళ్లు తప్పించుకోవడానికి పేదలను ముందుకు తీసుకువస్తున్నారని చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలు పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

# కేసీఆర్ శాపగ్రస్తుడు

(మొదటి పేజీ తరువాయి)




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పదేళ్ల హయాంలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయకుండా, ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే దుఃఖం వస్తోందని కేసీఆర్ అనడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తోందని చురక అంటించారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు అని, అయినప్పటికీ ఆయనకు మద్దతిస్తున్న ఈ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. కానీ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అది కూడా 2019లో కడితే 2023లో కూలిపోయిందని విమర్శించారు. 1994 నుంచి పదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉందని, 2004 నుంచి పదేళ్లు కాంగ్రెస్, 2014 నుంచి 2023 డిసెంబరు వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. అయితే, 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

# నగరవాసులకు హైడ్రా హెచ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు వెల్లడిరచింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# రేవంత్ రెడ్డి దెబ్బకి కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారు

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలిందని అన్నారు. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించింది ఎవరని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాట్లాడిన దాంట్లో తప్పేముందో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీని నడిపారని, మంత్రులకే తెలియకుండా గతంలో జీవోలు చేశారని ఆరోపించారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఢిల్లీకి పిలిపించిందని, నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు రప్పించినట్లు ప్రెస్ నోట్ కూడా విడుదల చేసిందని తెలిపారు. కానీ దానిని పక్కన పెట్టి బనకచర్ల గురించి మాట్లాడారని బీఆర్ఎస్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.



# పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచారకర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి నేడు వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు.

# ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం ఏ1 నిందితుడు జగన్ మోహన్ రావును ఉప్పల్ స్టేడియానికి తీసుకెళ్లారు సీఐడీ అధికారులు. ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ కార్యాలయంలో అధికారులు సోదాలు చేస్తున్నారు. అనంతరం ఉప్పల్ స్టేడియం నుంచి శ్రీచక్ర క్లబ్‌కు నిందితులను తరలించనున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావుతోపాటు ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత, క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్‌లతో సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయనున్నారు. హెచ్‌సీఏ అక్రమాలపై నిందితులను సీఐడీ రెండో రోజు విచారిస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ కార్యాలయం నుంచి నేరుగా ఉప్పల్ స్టేడియానికి నిందితులను తీసుకెళ్లారు. అక్కడే ఏ1 నిందితుడితో సీన్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు. హెచ్‌సీఏ కేంద్రంగా నడిచిన అక్రమాలన్నింటిపై సుదీర్ఘంగా దర్యాప్తు కొనసాగుతోంది. సీఐడీ విచారణలో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఎన్నిక, ఐపీఎల్ టికెట్ల వివాదం, బీసీసీఐ నుంచి వచ్చిన నిధుల గోల్‌మాల్‌పైనా దర్యాప్తు జరుగుతోంది. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా.. జగన్ మోహన్ రావు కీలకమైన వ్యక్తి. హెచ్‌సీఏ స్కామ్‌లో జగన్ మోహన్ రావు పాత్ర కీలకమని సీఐడీ గుర్తించింది. దాదాపు రెండు సంవత్సరాల వ్యవధిలోనే బీసీసీఐ నుంచి రూ. 170కోట్లు నిధులు వచ్చాయి. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్రమాలు జరిగాయని సీఐడీ గుర్తించింది.




# ఇంజినీరింగ్ తొలి విడత సీట్లు కేటాయింపు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఎదరుచూపులకు ఎట్టకేలకు తెరపడిరది. తొలి విడత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపు లిస్ట్‌ను ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. తమకు ఎక్కడ సీటు వస్తుందోనని విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూశారు. మొత్తం 83,054 సీట్లు అందుబాటులో ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 77,561 సీట్లు కేటాయించారు. 16,793 మంది విద్యార్థులకు సీట్లు రాలేదు. ఈడబ్ల్యుఎస్ కోటా కింది 6083 సీట్లను కేటాయించారు. ఇంకా 5493 సీట్లు ఖాళీగా ఉన్నాయి. పలు కాలేజీలు 100శాతం అడ్మిషన్లను సాధించాయి. 6 యూనివర్సిటీలు, 76 ప్రైవేట్ కాలేజీలు 100 శాతం అడ్మిషన్లను పొందాయి. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22లోపు కాలేజీలో రిపోర్ట్ చేయాలని ఉన్నత విద్యామండలి సూచించింది. రెండో దశ కౌన్సిలింగ్ జూలై 25 నుంచి ప్రారంభం కానుంది. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవచ్చు. సీటు గురించి తెలుసుకోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి.. కాగా ఫస్ట్ ఫేజ్ కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 28న ప్రారంభమైంది. 95,256 మంది విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. అందులో సుమారు 94వేల మంది నచ్చిన కాలేజీల్లో సీట్ కోసం వెబ్‌ఆప్షన్స్ పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఏ కాలేజీలో సీటు వస్తుందోననే టెన్షన్ విద్యార్థుల్లో నెలకొంది. తాజాగా ప్రభుత్వం లిస్ట్ విడుదల చేయడంతో ఆ టెన్షన్ తీరింది. ఈ సారి ఫైస్ట్ టైమ్ మాక్ అలాట్‌మెంట్ విధానాన్ని ఉన్నత విద్యామండలి ప్రవేశపెట్టింది. ఈ విధానం ద్వారా నచ్చిన కాలేజీలో సీటు రాకపోతే.. తొలివిడత సీట్ల కేటాయింపుకు ముందే విద్యార్థులు వెబ్ ఆప్షన్స్ మార్పు చేసుకునే వీలును కల్పించారు. జూలై 12న ఈ విధానంలో 77వేల 154మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. అయితే అందులో 44వేలకు పైగా విద్యార్థులు తమకు నచ్చిన సీటు రాలేదని మళ్లీ కొత్త ఆప్షన్లు పెట్టుకున్నారు. మరోవైపు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ సైతం ఇప్పటికే రిలీజ్ అయ్యింది. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం ఉంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# మహిళల ఎదుగుదలకు నా సహకారం ఉంటుంది

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఉత్సవాన్ని తలపించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు.
- మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
- ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళా శక్తి వేడుకలు.
- మహిళలు ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలి.
- నేను మహిళా పక్షపాతిని, మహిళలకు నా పూర్తి సహకారం ఉంటుంది.
- నియోజకవర్గంలో మహిళా సంఘాలు చాలా చురుగ్గా పని చేస్తున్నాయి.
- ఎక్కువ పరిశ్రమలు మా నియోజకవర్గానికే రావాలి.
- మీ శక్తిని మీరు గుర్తించండి.... ప్రభుత్వ సహకారం మేము అందిస్తాం
- నియోజకవర్గంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాలకే.



మహిళా స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి నుండి సంపద సృష్టించే దాక ఎదగాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం పాలకుర్తి రోడ్డులోని సిరిపురం గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపుకలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7మండలాల నుండి వచ్చిన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ఆడబిడ్డలందరిని ఒక్క దగ్గర చూస్తుంటే రంగుల పూదొటలో ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. ఇందిరా మహిళాశక్తి సంబరాలను ఇంత గొప్పగా కన్నుల పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇక్కడ ఎంతో మంది విజవంతంగా వ్యాపారాలు చేయగలుగుతున్న మహిళలను చూస్తుంటే ఆనందంగా ఉందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, విద్యాపరంగా ఎదిగినప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు.

**ఎక్కువ మహిళల కే సంక్షేమ పథకాలు**

కుటుంబం గురించి ఎక్కువగా ఆలోచించేది మహిళలే అని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎక్కువగా మహిళల ఉపయోగపడేవే అని అందులో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి వంటి పథకాలను మహిళలకు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలలోని సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల భీమా సౌకర్యం ఉందని ఇంత పెద్ద మొత్తం ప్రమాద భీమా మరెక్కడాలేదని అన్నారు. మరణించిన వారు లోన్ తీసుకొని ఉంటే వారికీ 2లక్షల వరకు లోన్ భీమా కూడా ఉందని తెలిపారు. మహిళలు చేయలేని పని అంటూ ఏది లేదని, ఏ పనినైనా మగవారి కంటే మెరుగ్గా చేయగలరని అన్నారు.

**నియోజకవర్గంలో చురుగ్గా పనిచేస్తున్న మహిళా సహాయక సంఘాలు**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మహిళసంఘాలు చాలా చురుగ్గా పని చేస్తున్నాయని, జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వచ్చే విధంగా చూడాలని కోరారు. మండలానికిఒక ఆర్టీసీ బస్సు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్, డైరీ, పౌల్ట్రీ ఫామ్ లు, రైస్ మిల్లులు, జీన్నింగ్ మిల్లులు ఏర్పాటు చేయాలనీ అన్నారు. నేను మహిళా పక్షపాతినని మహిళలకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. మహిళలు మీ శక్తిని మీరు గుర్తించండి, ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు మేము అందిస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకే కేటాయిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని 7మండల కేంద్రాలలో మండల మహిళా సమాఖ్య భవనాలను ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏడాదిలో నిర్మిస్తానని తెలిపారు. మహిళలు పిల్లలను సరిగా పెంచాలని, బాగా చదివించాలని అన్నారు. చెడు అలవాట్లకుదూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలు ప్రయోజకులు అయితేనే కుటుంబం బాగుంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా 5వేల 682స్వయం సహాయక సంఘాలకు 17కోట్ల 36లక్షల వడ్డీలేని రుణాలను, 397స్వయం సహాయక సంఘాలకు 44కోట్ల 29లక్షల బ్యాంక్ లింకేజి రుణాలను పంపిణి చేశారు. అలాగే 43మందికి 30లక్షల 18వేల లోన్ భీమా చెక్కులను, 5గురికి 50లక్షల ప్రమాద భీమా చెక్కులను అందజేశారు. 4మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల ఈ.ఎం.ఐ 2లక్షల 78వేల రూపాయలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ డివో వాసంతి, సెర్ప్ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్లులో దోమల నివారణకు చర్యలు..

- అడపా అనిల్ అందించిన నగదుతో
- దోమల మందు పిచికారి..
- పర్యవేక్షించిన కళ్యాణపు వెంకటయ్య..

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో సీజనల్ కాలం కావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు. ఆయన అందించిన 10వేల నగదుతో గ్రామంలోని డ్రైనేజీలలో గడ్డి పెరిగి ఇబ్బందులు పడుతున్న ఊరి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మందులను పిచికారి చేయించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య ఆధ్వర్యంలో దగ్గరుండి గ్రామంలో దోమల మందును పిచికారి చేయించారు. వర్షాకాలం కావడంతో దోమలతో చిన్నపిల్లలు, పెద్దవారికి వైరల్ ఫీవర్ సోకుతాయనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఈ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యా సంస్థ యజమాని మృతి పట్ల సంతాపం

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

గుంటూరు జిల్లా సత్తెనపల్లి కి చెందిన భవిష్య విద్యాసంస్థల యాజమాని శ్రీధర్ ఆర్థిక ఇబ్బందులచే ఇటీవల కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన మృతి పట్ల సత్తుపల్లి డివిజన్ లోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం సంతాపం తెలిపాయి. 2013లో సత్తెనపల్లిలో భవిష్య విద్యాసంస్థను స్థాపించి వందలాది మందికి విద్యాబుద్ధులు నేర్పిన శ్రీధర్ స్వచ్ఛంద సంస్థల బాధ్యుడిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులచే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ తదితర పన్నులు సకాలంలో చెల్లించకపోవడంతో ఇటీవల ఆయన పాఠశాలకు ప్రభుత్వ అధికారులు తాళం వేశారు. ఈ అవమానము భరించలేక శ్రీధర్ ఇటీవల ఇంటి నుంచి వెళ్లి విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పైనుంచి కృష్ణా నదిలోకి దూకి చనిపోయారు.

సంతాపం తెలిపిన వారిలో ప్రైవేట్ పాఠశాలల సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, సంఘ జిల్లా, డివిజన్ బాధ్యులు లక్కినేని ప్రసాద్, ఇస్మాయిల్, బాలాజీ, చీకటి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, పులి శ్రీనివాసరావు, నాగేందర్ రెడ్డి, ఈశ్వర్, శంకర్, కృష్ణారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.








# యువత అప్రమత్తంగా ఉండాలి

- సీఐ వేణు
- మాదకద్రవ్యాలను ముట్టుకుంటే కఠిన చర్యలు తప్పవు
- యువత ముఖ్యంగా చదువులపై శ్రద్ధ పెట్టాలి
- ద్విచక్ర వాహనాలు ఓవర్ స్పీడ్ గా నడపకూడదు

స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు

యువత పెడదారిన పడుతున్న సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని గోలి రామలింగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువతకు అవగాహన కోసం జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్, సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

సమావేశాన్ని ఉద్దేశించి సీఐ వేణు, మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్ బెట్టింగ్ గేమ్స్ కు దూరంగ వుండాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని, అలాగే చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాలు,డయల్ 100,షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, గురించి వివరిస్తు తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని పలు అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి యువత మంచి మార్గంలో నడవాలని వారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగ అలా ఉండకపోతే మీ భవిష్యత్తు మీరే చేతులారా పాడు చేసుకుంటారని ఇలాంటి క్రియలకు పాల్పడ్డ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అనంతరం విద్యార్థులు అందరితో మాదకద్రవ్యాలను ముట్టుకోమని జాగ్రత్తగా ఉంటామని 200 మందికి పైబడ విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమానికి ఎస్సై వినయ్ , ఏఎస్ఐ రాజమౌళి, కాలేజ్ ప్రిన్సిపాల్ ఎం రాజిరెడ్డి (ఎన్ఎస్ఎస్) కో ఆర్డినేటర్స్ కమలాకర్, లావణ్య, అధ్యాపక బృందం, కానిస్టేబుల్స్ ఆఫీసర్స్,కళా బృందం ఇంచార్జి ఉమెన్ ఐ ఎస్ ఐ నాగమణి, సభ్యులు, (హెచ్ సి ఎస్) విలియమ్, వెంకటేశ్వర్లు, (పిసి) పూల్ సింగ్, (హెచ్ జి ఎస్), శ్రీనివాస్, నారాయణ ,విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు కళాశాల విద్యార్థులు ఇతరులు, పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు గట్టు మన్నెం

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సారి వనపర్తి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా గురువారం మంత్రి వాకిటి శ్రీహరిని గట్టు మన్నెం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డ్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి కార్యకర్తలను పరిచయం చేస్తూ గట్టు మన్నెం గురించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని తన ఉద్యోగాన్ని సైతం వదులుకొని సర్పంచి పదవికి పోటీ చేసి ప్రత్యర్థులు ఓటమికి గట్టు మన్నెం విజయ కేతనం చేస్తూ గ్రామంలో మంచి కార్యక్రమాలను చేస్తూ తన సహ



కారాన్ని పార్టీ కోసం కూడ నేటికీ ప్రయత్నిస్తున్నారని మండలంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమంలో వారి సహకారాన్ని అందిస్తూ మండల స్థాయి కార్యక్రమంలో కూడ తనకిచ్చిన బాధ్యతను ముందుకు తీసుకు వెళ్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. గట్టు మన్నెం ను అభినందించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది ఎల్లయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.


# గణితంపై పట్టు సాధించి మంచి ఫలితాలు సాధించండి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని అందుకు అనుగుణంగా మంచి ఫలితాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ పెబ్బేరు మండలంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ గణితంపై పట్టు సాధించేందుకు సులభమైన ఫార్ములాలు, స్మార్ట్ ట్రిక్స్ నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా ఏర్పరచుకుని మంచి ఫలితాలను సాధించాలని ప్రోత్సహించారు. అలాగే, విద్యాధికారులకు పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన, ఆకర్షణీయమైన పాఠశాల వాతావరణం కల్పించాలన్నారు.అదేవిధంగా, పెబ్బేరు లోని వెనకబడిన కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ మౌలిక వసతులను, విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతి గృహంలో అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో, ఏఎంఓ మహానంది, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అవయదానంతో నలుగురికి జీవితం

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

తాను చనిపోయన మరికొందరికి జీవితాల్లో వెలుగులు నింపేలనే ఉద్దేశంతో మహబూబ్నగర్ జిల్లా పాలకొండ కు చెందిన రమేష్ అవయదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు.పాలకొండ మున్సిపాలిటికి చెందిన వ్యక్తి.ఈ నెల 17న బైక్ పై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్ర గాయాలు కాగా గచ్చిబౌలి కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.డాక్టర్లు బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించారు.రమేష్ కోరిక మేరకు అవయ



దానం చేయడానికి తల్లిదండ్రులు లక్ష్మయ్య, ఒప్పుకోవడంతో శుక్రవారం కేర్ హాస్పిటల్ డాక్టర్ల ఆమేరకు సిద్ధమయ్యారు. తాను మరణిస్తూ కూడా ఇతరులకు జీవితం ప్రసాదించిన రమేష్ స్మార నీయుడిని స్నేహితులు, అభిమానులు,ప్రజలు కొనియాడారు.అందుకు సమ్మతి తెలిపిన కుటుంబ సభ్యులను అభినందించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- కాంగ్రెస్ నాయకులు మున్నూరు జయకర్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని ఖిల్లా ఘనపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మున్నూరు జయకర్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి, యువ నాయకులు సాయి చరణ్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆగారం గ్రామంలో విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలను నాటారు.ఈ సందర్భంగా మున్నూరు జయకర్ మాట్లాడుతు.. ప్రతి ఒక్కరూ ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడాలని, గ్రామంలో పచ్చదనము పరిశుభ్రత ఉండి ప్రజలందరూ ఆరోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటాలని తెలియజేస్తూ రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటుతూ గ్రామంలో ఖాళీ స్థలాలలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రవి కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్ , విద్యార్థులు, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

కృష్ణయ్య, శ్యాంసుందర్, రవికుమార్ ,వెంకట్ రెడ్డి, సలేశ్వరం ,బాబు, మల్లేష్ గౌడ్, మన్యం ,ఖాదర్ ,రాజు బాలచందర్ ,చంద్రకాంత్ వీర కుమార్ మల్లేష్ , మహమూద్, శ్రీనివాసులు ,కోతి బాబు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు. ఇందులో వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్, కార్తీక వన భోజనం డైనింగ్ హాల్, పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్, కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే




చెత్త తొలగింపు వాహనం, పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు ఉన్నాయి.

ఈ అభివృద్ధి పనులు హరిత నిధి, మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగా ఎదుగుతోందన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్‌డిఓ మంజుల, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయింది

- తెలుగు రాష్ట్రాల సీఎంలతో కేంద్ర ప్రభుత్వ సమావేశాన్ని స్వాగతిస్తున్నామన్న నారాయణ
- తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయడం లేదని వ్యాఖ్య
- బనకచర్లపై తొలుత మాట్లాడిరది తానేనన్న నారాయణ



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. నదుల్లో రెండు రాష్ట్రాల వాటాలు తేలిన తర్వాతే ప్రాజెక్టులపై ముందుకు వెళ్లాలని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిన తర్వాత తెలంగాణ సెంటిమెంట్ ఎగిరిపోయిందని... ఇప్పుడు తెలంగాణలో ఎలాంటి సెంటిమెంట్లు లేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలచేత ఎన్నుకోబడిన నేత అని... నామినేట్ చేయబడిన వ్యక్తి కాదని నారాయణ చెప్పారు. పొట్టివాడు గట్టివాడు అని కితాబునిచ్చారు. తెలంగాణకు రేవంత్ ఎలాంటి అన్యాయం చేయలేదని అన్నారు. రేవంత్ ను విమర్శిస్తూ రాజకీయాలు చేయాలనుకోవడం సరికాదని చెప్పారు. నీళ్లను అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం... తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేయడం వంటిదేనని అన్నారు. బనకచర్లపై తొలుత మాట్లాడిరది తానేనని నారాయణ చెప్పారు. ఈ ప్రాజెక్టు గురించి చంద్రబాబు కొంచెం అతిగా మాట్లాడారని విమర్శించారు. పెండిరగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండానే బనకచర్లను తెరపైకి తెచ్చారని అన్నారు. తొలుత పెండిరగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. బనకచర్ల ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదని అన్నారు. ఇది రూ. 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని... రూ. 2 లక్షల కోట్లు అవుతుందని చెప్పారు. రెండు రాష్ట్రాలు వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని హితవు పలికారు.





# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పది.
- ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగరిగారి ప్రీతం.
- మహాసభను విజయవంతం చేయాలి.
- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతోపాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శుక్రవారం హైదరాబాదులోని సచివాలయంలో ఆగస్టు 12న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర రెండవ మహాసభల పోస్టర్ ను ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల నాగేందర్ మాదిగతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందు ఉంటానన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగరి గారి ప్రీతం డి ఎస్ ఎస్ భవన్ లో పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని అభివర్ణించారు. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు నాగేందర్ మాదిగ మాట్లాడుతూ రెండో రాష్ట్ర మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుండి మాదిగ, అనుబంధకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు మైలారపు ప్రేమ్ కుమార్, బొల్లెపాక రాజేష్, రాష్ట్ర కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్ , దుబ్బ నాగేష్, రాష్ట్ర నాయకులు బోట్ల సదానందం, బొల్లె రాజన్న, మంచాల అనిల్, లంక స్వామి, నలవాల మహారాయుడు, సిరిసిల్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ టెంపుల్ పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్స్



**అమృత్‌సర్:** పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీషన్ వెల్లడిరచారు. దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ లన్ని పెంచాలి

- వనపర్తి లో నేడు చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ జంగయ్య మాదిగ

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, అజ్జాపాగ లక్ష్మణ్ మాదిగ ఎంఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రం లో శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ వి హెచ్ పి ఎస్ ఎం ఆర్ పి ఎస్ మరియు అనుబంధ సంఘాల జిల్లా సదస్సు మకాం శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జంగయ్య మాదిగ మరియు గంధం గట్టయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ సమన్వయకర్త లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నరేంద్ర వి హెచ్ పి ఎస్ ఉమ్మడి జిల్లా నాయకులు, కుశ కుమార్ వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, ప్రభాకర్ శెట్టి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు, పి శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ జిల్లా ఉప ఉపాధ్యక్షులు, గట్టు స్వామి మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కోకన్వీనర్ గంధం లక్ష్మయ్య, బాజ శేఖర్ వి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకలపల్లి ,పరషరాముడు మాదిగ ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు.





## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా తగ్గనున్నాయా?

పెట్రోల్, డీజిల్ ధరలు త్వరలో తగ్గే అవకాశం ఉందని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి సూచించారు. ముడి చమురు ధరలు రాబోయే రెండు, మూడు నెలలు ప్రస్తుత స్థాయిలోనే ఉంటే, భారతదేశం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే అవకాశం ఉందని ఆయన గురువారం అన్నారు. భారతదేశం వివిధ దేశాల నుండి ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన దగ్గర తగినంత చమురు ఉంది. ఇంధన భద్రత కోసం, భారతదేశం గతంలో కంటే ఎక్కువ దేశాల నుండి చమురు కొనుగోలు చేసే విధానంపై పనిచేస్తోందని అన్నారు. ఇదిలా ఉండగా, భారతదేశం తన ముడి చమురు దిగుమతి నెట్‌వర్క్‌ను గతంలో కంటే విస్తరించిందని పూరి అన్నారు. భారతదేశం ఇప్పుడు 27 దేశాల నుండి కాకుండా 40 దేశాల నుండి చమురును దిగుమతి చేసుకుంటోంది. చమురు మార్కెట్ వృద్ధిలో 16% భారత దేశం నుండే వచ్చిందని, కొన్ని నివేదికలు ఇది 25% వరకు పెరగవచ్చని చెబుతున్నాయి. రష్యా నుండి చమురు కొనుగోలు చేసే దేశాలపై ద్వితీయ ఆంక్షలు విధించే అమెరికా బెదిరింపుపై పూరి మాట్లాడుతూ, ప్రపంచంలోని మొత్తం చమురు ఉత్పత్తిలో రష్యా 10% వాటాను కలిగి ఉందని అన్నారు. రష్యా లేకపోతే చమురు ధర బ్యారెల్‌కు వి130 వరకు పెరిగేదని డేటా చూపిస్తుందన్నారు. టర్కీ, చైనా, బ్రెజిల్, యూరోపియన్ యూనియన్ కూడా రష్యా నుండి చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేశాయన్నారు. గత వారం రష్యా నుండి ముడి చమురు కొనుగోలును కొనసాగించడం వల్ల ప్రపంచ ఇంధన ధరలు స్థిరంగా ఉండవచ్చని, లేకుంటే రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసి ఉంటే ముడి చమురు ధర బ్యారెల్‌కు వి120 130కి చేరుకునేదని మంత్రి అన్నారు.



## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు

అంతర్జాతీయంగా పసిడికి ఎప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే.. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినప్పటికీ.. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులతో మళ్లీ ధరలు పెరుగుతున్నాయి.. తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 18 2025 శుక్రవారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,340 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,900 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,060 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,900 గా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,23,900 లుగా ఉంది.ఢల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,490, 22 క్యారెట్ల ధర రూ.91,140 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,900 లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,340 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,23,900 లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,340, 22 క్యారెట్ల ధర రూ.91,060 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,900 లుగా ఉంది.

## బెంట్లే సిస్టమ్స్ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రదర్శన



ప్రముఖ ఇంజనీరింగ్ టెక్ దిగ్గజం బెంట్లే సిస్టమ్స్ గురువారం హైదరాబాద్‌లో తమ అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను ప్రదర్శించింది. ఇవి భారతదేశంలో మెట్రో, నీటి సరఫరా, విద్యుత్ రవాణా, ఎయిర్‌పోర్ట్ విస్తరణ, 3డి సిటీ మ్యాపింగ్ వంటి బహుళ రంగాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయని బ్రెంట్లే సిస్టమ్స్ సౌత్ ఏసియా రీజినల్ ఎగ్జిక్యూటివ్ కమలకన్నన్ తిరువది తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన బెంట్లే ఇన్నోవేషన్ డేలో పాల్గొన్న కమలకన్నన్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమ సాఫ్ట్‌వేర్ జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రాజెక్ట్, నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి కీలక ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. నాగ్‌పూర్‌లో నీటి లీకేజీ తగ్గింపు వంటి ప్రాజెక్టులలో డిజిటల్ ట్విన్ టెక్నాలజీ ద్వారా ప్రణాళిక, డిజైన్, నిర్మాణం, నిర్వహణ దశలను సమర్థవంతంగా నిర్వహిస్తోన్నామన్నారు. విద్యుత్ రంగంలో ట్రాన్స్‌మిషన్ టవర్‌ల డిజైన్, నిర్వహణ, 3డి మోడలింగ్‌లో బెంట్లే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతోందన్నారు.

# నువ్వు కూడా మూడు ఫీట్లు లేవు

- ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు రేవంత్ రెడ్డి ఫీలవుతున్నాడు
- నువ్వేదో పెద్ద పోటుగాడిలాగా మూడు ఫీట్లు అని డైలాగులు
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ ఫైర్

ఖమ్మం (తెలంగాణ ముచ్చట్లు):




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు రేవంత్ రెడ్డి ఫీలవుతున్నాడు.. తిప్పి తిప్పి కొడితే నువ్వు కూడా మూడు ఫీట్లు లేవని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
మా జగదీశ్ రెడ్డిని పట్టుకుని మూడు ఫీట్లు అన్నడు రేవంత్ రెడ్డి. ఆయనేదో పెద్ద అమితాబ్ బచ్చన్ అన్నట్టు. తిప్పి తిప్పి కొడితే నువ్వు మూడు ఫీట్లు లేవు. నువ్వేదో పెద్ద పోటుగాడిలాగా మూడు ఫీట్లు అని డైలాగులు. మనది మనం మరిచిపోతే ఎట్ల. కొంచెం ఎత్తు కుర్చీలో కూర్చోగానే అంత టెంపర్ వస్తదా..? కొద్దిగా నీకు కూడా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఎత్తెత్తు షూ వేసుకుని.. ఎత్తెత్తు కుర్చీలో కూర్చోగానే పెద్దోడివి అయిపోతావా..? అమితాబ్ బచ్చన్ అయిపోతావా..? అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ నిలదీశారు. మిస్ వరల్డ్ పోటీలు పెట్టి.. మిస్ ఇంగ్లండ్‌ను ఇద్దరు కాంగ్రెస్ నేతలు వేధించినట్లు వార్తలు వచ్చాయి. నన్ను వేశ్యలాగా చూశారని, ఇంత నికృష్టపు ప్రభుత్వం ఎక్కడా లేదంటూ పోటీల్లో నుంచి మధ్యలో వెళ్లిపోయినట్లు ఆమె పేర్కొన్నారు. కనీసం ఆ నేతలపై యాక్షన్ తీసుకున్నావా..? రాష్ట్ర పరువు అంతర్జాతీయంగా మంట గలిపినందుకు ఆడకూతుర్లకు క్షమాపణలు చెప్పావా..? నీదో ప్రభుత్వం.. నువ్వో ముఖ్యమంత్రివి. రోత మాటలు, నికృష్టపు డైలాగులతో వైఫల్యాలను దాచుకుంటున్నావ్ అని కేటీఆర్ మండిపడ్డారు. వెన్నుపోటు పోవడం అనేది రేవంత్ రెడ్డి కొత్తేం కాదు.. వెన్నతో పెట్టిన విద్య.. నమ్మి ఓటేసిన పాపానికి దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా రాష్ట్ర ప్రజల గొంతు కోసిన కసాయి రేవంత్ రెడ్డి. నాడు నోట్ల కట్టలతో అడ్డంగా దొరికిండు. ఈ రోజు ప్రజల నోట్లో మట్టి కొడుతుండు. త్యాగాలు, పోరాటాలు, బలిదానాలతో ఏర్పడ్డ ఈ తెలంగాణకు ఇలాంటి నికృష్టుడు మనకు సీఎంగా ఉండడం మనందరికీ అవమానం. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్లు రైతు పొలంలో నీళ్లు ఉండాలి కానీ రైతు కళ్లల్లో నీళ్లు ఉండకూదని నీళ్లు ఇచ్చాం. అనుక్షణం తపించి.. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారు. రైతుబంధు, రైతుబీమా పెట్టి తెలంగాణ రైతులను నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లిండు. దాని గురించి కూడా రేవంత్ చిల్లర మాటలు మాట్లాడిరడు. బనకచర్ల విషయంలో అడ్డంగా దొరికిపోయిండు కాబట్టి.. కుర్తిలో పడ్డ ఎలుకలా కొట్టుకుంటున్నడు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# విమానంలో ప్రయాణించేటప్పుడు ఇలాంటివి ధరించకూడదు..?



ఈ రోజుల్లో చాలా మంది సుదూర ప్రయాణాల కోసం విమానంలో ప్రయాణిస్తారు. కొంతమంది ఇప్పటికే విమానంలో ప్రయాణించి ఉండవచ్చు. కొందరు మొదటిసారి ప్రయాణం చేస్తుంటారు. మీరు కూడా విమానంలో ప్రయాణించాలని ప్లాన్ చేస్తుంటే, మీ విమాన ప్రయాణంలో మీరు ఏ వస్తువులను ధరించకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. కొన్ని వస్తువులను ధరించడం సర్వసాధారణం. కానీ విమానంలో భద్రతా నియమాల ప్రకారం, అవి కొన్నిసార్లు సరైనవి కావు. విమానంలో ప్రయాణించేటప్పుడు ఈ ప్రయాణం సాధారణ ప్రయాణం కంటే కొంచెం భిన్నంగా ఉంటుంది. విమానం లోపల వాతావరణం చాలా నియంత్రిస్తారు. కానీ దానిలో కూడా కొన్ని సవాళ్లు ఉన్నాయి. అక్కడ గాలిలో తేమ తక్కువగా ఉన్నట్లుగా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అలాగే సీటింగ్ స్థలం కూడా పరిమితంగా ఉంటుంది. అందువల్ల ఫ్యాషన్ కోసం మాత్రమే కాకుండా, సౌకర్యం, భద్రత కోసం కూడా విమానంలో సరైన దుస్తులను ధరించడం చాలా ముఖ్యం. విమానంలో ప్రయాణించేటప్పుడు మీరు చాలా బిగుతుగా లేదా మెరిసే దుస్తులను ధరించకూడదు. ఇది ప్రయాణంలో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కదలికలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, విమానంలో ప్రయాణించేటప్పుడు ఫ్లిప్‌ఫ్లాప్స్, చెప్పులు లేదా హైహీల్స్ ధరించడం సరైనది కాదు. ఇవి అత్యవసర పరిస్థితుల్లో మీరు వేగంగా నడవకుండా లేదా పరిగెత్తకుండా నిరోధించవచ్చు. పాదాలకు సరైన రక్షణను అందించవు. కొన్నిసార్లు విమాన ప్రయాణంలో పాదాలు ఉబ్బుతాయి. అందుకే బిగుతుగా ఉండే బూట్లు ధరించకుండా ఉండండి. దుస్తులు, బూట్లు కాకుండా విమానంలో ప్రయాణించేటప్పుడు ఉపకరణాలు ధరించకుండా ఉండండి. ఇవి విమానాశ్రయ భద్రతలో సమస్యలను కలిగిస్తాయి. అలాగే విమాన ప్రయాణంలో కూడా తప్పిపోవచ్చు. విమానంలో ప్రయాణించేటప్పుడు సహజ బట్టతో తయారు చేసిన దుస్తులను ధరించండి. కాటన్, మెరినో ఉన్ని లేదా మోడల్ వంటివి. ఈ దుస్తులు చర్మానికి మంచివి, సౌకర్యవంతంగా ఉంటాయి. దీనితో పాటు విమానంలో ప్రయాణించేటప్పుడు పూర్తి దుస్తులు ధరించండి. ఇది మీ చర్మాన్ని వేడి వస్తువుల నుండి లేదా ఏదైనా అధిక ఉష్ణోగ్రత, స్థాయి నుండి సురక్షితంగా ఉంచుతుంది. అలాగే, లేయర్‌లలో ఉన్న బట్టలు తేలికపాటి లోపలి దుస్తులు, ఆపై వెచ్చని పొర, పైన తేలికపాటి జాకెట్ లేదా స్వెటర్ ధరించండి. దీనితో, ఉష్ణోగ్రత మారినప్పుడు మీరు సులభంగా మిమ్మల్ని మీరు సర్దుబాటు చేసుకోవచ్చు. మహిళలు ముఖ్యంగా విమాన ప్రయాణంలో స్కార్ఫ్ లేదా శాలువా తీసుకెళ్లాలి. మీరు దానిని దుప్పటిగా లేదా ప్రైవసీ కోసం ఉపయోగించవచ్చు. ఇవన్నీ కాకుండా కంప్రెషన్ సాక్స్ ధరించండి. మీ విమాన ప్రయాణం 34 గంటల కంటే ఎక్కువ ఉంటే లేదా మీకు ఏదైనా రక్త ప్రసరణ సమస్య ఉంటే ఈ సాక్స్, స్లిప్‌ఆన్ షూస్ లేదా స్నీకర్స్ ధరించడం ఉత్తమం. ఇవి పాదాల వాపు, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మీరు తేలికైన, సౌకర్యవంతమైన, పొరలుగా ఉన్న దుస్తులు ధరిస్తే ప్రయాణంలో మీరు మంచి అనుభూతి చెందడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో కూడా మీరు సురక్షితంగా ఉంటారని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# ఆర్బీఐ ఎఫెక్ట్, ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం




ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి (జRR) జaంష్ట్ర Rవంవతీజవ Raశీశీ తగ్గింపుతో ఇవాళ (జూన్ 6)న భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇలిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ.451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం జువీIలను తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు, బంగారు రుణాలకు సంబంధించి లోన్‌టువాల్యూ నిష్పత్తి పరిమితిని 85%కి పెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.2.5 లక్షల కోట్ల లిక్విడిటీని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడిరది. ఆర్బీఐ.. జRRని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు తగ్గించి 3%కి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్‌టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పేదల సంజీవనితో ప్రయోజనాలు మెండు...

ప్రస్తుత ఆహార అలవాట్లు, మారుతున్న జీవన శైలి వల్ల ఎన్నో సమస్యలు వస్తున్నాయి. సమయం లేకపోవడం, సరైన ఫుడ్ తీసుకోకపోవడం, టెన్షన్ వంటి వాటి వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది.అందుకే కొన్ని ఆహార నియమాలను డైట్ లో చేర్చుకోవాలి అంటారు నిపుణులు. కొన్ని ఖర్చుతో కూడుకున్నవి అయితే మరికొన్ని చవకగా దొరుకుతాయి. మీకు బార్లీ తెలుసా? పేదల పాలిట పెన్నిది. బార్లీలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో ఉండే పోషకాలు ఎన్నో సమస్యలకు దివ్యౌషధాలుగా ఉపయోగపడుతాయి. అందుకే బార్లీ నీటిని ప్రతి రోజు ఉదయం తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పేదల సంజీవని అయినా బార్లీ డయాబెటిస్ కు చాలా మంచిది. బార్లీ నీరు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి, నియంత్రించడానికి ఉపయోగపడుతాయి. హృదయనాళ ఆరోగ్యాన్నిమెరుగుపరచడమే కాదు.. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఈ బార్లీ నీటిలో ఫైబర్ శాతం ఎక్కువ ఉంటుంది. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. దీనివల్ల మలబద్ధక సమస్య దూరం అవుతుంది. శరీరంలో ఉన్న అదనపు కొవ్వును కూడా



తగ్గిస్తుంది బార్లీ నీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి కాబట్టి కావలసిన శక్తి కూడా అందుతుంది. బరువు పెరగరు. బార్లీ గింజలను ఉడకబెట్టి వడకట్టిన తర్వాత కాస్త రుచి కోసం నిమ్మరసం కూడా జోడిరచవచ్చు. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కి అద్భుతమైనది బార్లీ నీరు. వీటిని తాగడం వల్ల మూత్రాశయ సమస్యలు దూరం చేస్తాయి. అంతేకాదు ఆరోగ్యాన్ని అందిస్తాయి. చర్మానికి చాలా మంచిది. రక్తపోటును నియంత్రించడంలో కూడా తోడ్పడతాయి. మరి తెలుసుకున్నారు కదా బార్లీ నీటితో ఎంత ఉపయోగమో..ఇన్ని ప్రయోజనాలు ఉన్న బార్లీ నీటిని తాగేసేయండి. మంచి ఆరోగ్యం మీ సొంతం చేసుకోండి.

# పీరియడ్స్ సమయంలో ఈ తప్పులు చేయకూడదు..

కొన్ని విషయాల పట్ల పెద్దలు చాలా జాగ్రత్తలు చెబుతుంటారు. కానీ మీకేం తెలుసే ముసలొల్లు అని కొట్టిపారేస్తారు ఈ కాలం జనరేషన్ అమ్మాయిలు. అయితే పీరియడ్స్ సమయంలో కూడా కొన్ని విషయాలను చెబుతారు.కానీ వింటేగా.. అయితే పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి, నడుము నొప్పి వంటివి ఇబ్బంది పెడతాయి. మానసికంగా కూడా ఈ సమయంలో కాస్త ఇబ్బందిగానే అనిపిస్తుంటుంది. కానీ తెలిసి తెలియక కొన్ని తప్పులు చేస్తుంటారు. మరీ ఈ పీరియడ్స్ సమయంలో చేయకూడని తప్పులు ఏంటో చూసేద్దామా?వాక్సింగ్.. పీరియడ్స్ సమయంలో వాక్సింగ్ చేయకూడదు. దీనివల్ల సున్నితత్వం, నొప్పి మరింత పెరుగుతుంది. రుతుస్రావం సమయంలో హార్మోన్ల హెచ్చుతగ్గులు స్కిన్ ను సున్నితంగా చేస్తాయి. వాక్సింగ్ సెషన్ లలో అసౌకర్యాన్ని పెంచుతాయి. అసౌకర్యం తగ్గడానికి పీరియడ్స్ కు ముందు, తర్వాత వ్యాక్సింగ్ చేయించుకోవడం మంచిది. నీరు తక్కువ తీసుకోవడం.. పీరియడ్స్ లో కలిగే ఇబ్బంది వల్ల చాలా మంది మహిళలు నీరు తాగడం మర్చిపోతుంటారు. యూరిన్ కు ఎక్కువ సార్లు వెళ్లాల్సి వస్తుందని మరింత భయపడతారు. కానీ ఈ సమయంలోనే మంచినీరు ఎక్కువ తీసుకోవాలి. హైడ్రేటెడ్ గా ఉంచడం చాలా ముఖ్యం. ఈ సమయంలో నీరు ఎక్కువగా తాగడం వల్ల కడుపు ఉబ్బరం, తిమ్మిరి, తలనొప్పి వంటి సమస్యలు రావు.పెయిన్ తగ్గించే మందులు.. పీరియడ్స్ లో నొప్పి ఎక్కువగా ఉంటుంది. కానీ దాన్ని తగ్గించుకోవడానికి టాబ్లెట్స్ మాత్రం వాడకూడదు అంటారు నిపుణులు. ఇవి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఇబుప్రోఫెన్ వంటి నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ మితిమీరిన వినియోగం వల్ల జీర్ణ సమస్యలు, ఇతర సమస్యలు వస్తాయట. మందుల మీద ఆధారపడకుండా రుతుక్రమ అసౌకర్యాన్ని తగ్గించే హీట్ థెరపీ సున్నితమైన వ్యాయామం వంటివి చేయాలి. నిద్ర.. పీరియడ్స్ సమయంలో మంచి నిద్ర చాలా అవసరం. కానీ కొందరు పెయిన్ వల్ల, బ్లీడిరగ్ వల్ల ఎక్కువగా నిద్రకు దూరం అవుతుంటారు. దీనివల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. పీరియడ్స్ పెయిన్ మరింత పెరుగుతుంది. అలసట, తిమ్మిర్లు, మూడ్ స్వింగ్స్ వంటి సమస్యలు వస్తాయి. ఈ సమయంలో 8 నుంచి 9 గంటలు నిద్ర పోవాల్సిందే. షుగర్ ఫుడ్స్, కెఫిన్.. ఈ సమయంలో కాఫీలు, షుగర్ ఫుడ్స్ తినకూడదు. పీరియడ్స్ సమయంలో ఈ పదార్థాలు తినాలి అనిపిస్తుంది కానీ మితంగా తినాలి. హెర్బల్ టీలు, డార్క్ చాక్లెట్, ఆరోగ్యకరమైన పండ్లతో కోరికలు తీర్చుకుంటే సరిపోతుంది అంటున్నారు నిపుణులు.



# వాకింగ్ అవసరం లేకుండా ఈ 4 పనులు చేస్తే బరువు తగ్గుతారు..

ఆరోగ్యానికి వ్యాయమం తప్పనిసరి. నేటి కాలంలో ప్రతి ఒక్కరూ బిజీగా ఉండడంతో ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తున్నారు. దీంతో అనేక కొత్త రోగాలు వస్తున్నాయి. వివిధ రకాల ఆహార పదార్థాలు తినడం వల్ల బరువు పెరుగుతున్నారు. బరువు తగ్గించుకునేందుకు రోజూవారీ జీవితంలో శారీరక శ్రమ తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. సాఫ్ట్ జాబ్స్ చేసేవాళ్లు బరువు తగ్గాలంటే రోజులో కనీసం కొన్ని నిమిషాలైనా వాకింగ్ చేస్తే ఆరోగ్యంగా ఉండగలుగుతారని అంటున్నారు. అయితే చాలా మందికి సమయం లేకపోండంతో వాకింగ్ చేయడం కుదరడం లేదు. వాకింగ్ చేయాలని ఉన్నా ఒక్కోసారి శరీరం సహకరించదు. ఈ నేపథ్యంలో వాకింగ్ కు ప్రత్యామ్నాయంగా ఇలా చేస్తే బరువు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



స్కిప్పింగ్: చిన్నప్పుడు స్కూళ్లలో చదువుకునేటప్పుడు స్కిప్పింగ్ ను గేమ్ లో భాగంగా చేర్చేవారు. కానీ ఇప్పుడు ఇది ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ప్రతిరోజూ కొన్ని నిమిషాల పాటు స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని బరువు తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఇది సింగిల్ గా కాకుండా సన్నిహితులతో కలిసి గేమ్ లగా ఏర్పాటు చేసుకొని స్కిప్పించ్ చేయడం వల్ల మరింత ఉత్సాహంగా ఉంటారంటున్నారు. స్కిప్పింగ్ చేయడం వల్ల కండరాల గట్టిపడుతాయి. చెమటకు బయటకు తీస్తుంది. దీంతో ఆరోగ్యంగా ఉండగలుగుతారు.

ట్రెక్కింగ్: కొందరు ఖాళీ సమయం దొరికితే సినిమాలు, షికార్లకు వెళ్తుంటారు. ఈ సమయాన్ని ట్రెక్కింగ్ కు ఉపయోగిస్తే మనసు ఉల్లాసంగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉండగలుగుతారని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ట్రెక్కింగ్ చేయడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ట్రెక్కింగే చేసే ప్రదేశాలు తక్కువే ఉంటాయి. అయితే తీరిక దొరకినప్పుడల్లా ట్రెక్కింగ్ ను ఎంచుకోవడం ఉత్తమం అనిఅంటున్నారు.

మెట్లు ఎక్కడం: నేటి కాలంలో పెద్ద పెద్ భవనాలు నిర్మితమవుతున్నాయి. దీంతో వాటిల్లో లిఫ్ట్ లు తప్పనిసరిగా ఉంటున్నాయి. చాల వరకు పై ఫ్లోర్ కు అర్జంట్ గా వెళ్లాలంటే లిఫ్ట్ ను వాడడంలో తప్పు లేదు. కానీ సమయం ఉన్నప్పుడు లిఫ్ట్ ను అవైడ్ చేసి మెట్ల మీద నుంచి వెళ్లేందుకు ప్రయత్నించాలి. ఇలా ప్రతి రోజూ కనీసం రెండు సార్లు అయినా మెట్ల ఎక్కడం వల్ల కాళ్ల కండరాలు గట్టిపడుతాయి. ఎక్కువ శాతం మెట్లు ఎక్కడం వల్ల బరువును అదుపులో ఉంచుతుంది.

డ్యాన్స్: కొందరు చిన్నప్పుడు బాగా డ్యాన్స్ చేస్తారు. కానీ పెద్దయ్యాక సిగ్గుపడుతారు. కానీ ఇష్టమైన మ్యూజిక్ తో ప్రతిరోజూ డ్యాన్స్ చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని కొందరు వైద్య నిపుణులు చెబుతున్నారు. డ్యాన్స్ చేయడం వల్ల డిప్రెషన్ నుంచి బయటపడుతారు. ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా ఉండేలా చేస్తుంది. అయితే ఇంట్లో ఎవరూ లేనప్పుడు బిగ్గరగా సౌండ్ వేసుకోవడం ద్వారా ఎక్కువ సేపు డ్యాన్స్ చేయగలుగుతారు.



# తాటి ముంజలకూ కష్టకాలం..

ప్రకృతి మనకు ఎంతో చేస్తోంది. ఎన్నో ఆరోగ్యవంతమైన చెట్లు, పండ్లు, ఆకులను ఇస్తుంది. అయితే వాటిని గుర్తించడంలోనే మనిషి విఫలమవుతున్నాడు. అందుబాటులో ఉన్న వానిని సద్వినియోగం చేసుకోలేక.. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వేల రూపాయలు ఆస్పత్రికి ఖర్చు పెడుతున్నారు. ఉచితంగా, సహజంగా అందే వాటిని దూరం పెడుతన్నారు. అయితే వైద్యులు కూడా సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవాలని సూచిస్తుంటారు. కానీ, వాటిని పెద్దగా పట్టించుకోకుండా జంక్ ఫుడ్కు అలవాటు పడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ రెడీమేడ్ ఫుడ్కు ప్రాధాన్యం ఇస్తున్నారు. తాటి ముంజలు దొరకవా.. ఇక ప్రస్తుతం తాటి ముంజల సీజన్. పది ఇరవై ఏళ్ల క్రితం వరకు తాటి ముంజలు మార్కెట్‌లో విరివిగా లభించేవి. ఇక ఊళ్లకు వెళితే.. గౌడన్నలు ఫ్రీగా కోసి ఇచ్చేవారు. చెట్టు మీది తాటి ముంజలు తింటే వచ్చే టేస్టే వేరు. కానీ, ప్రస్తుత పరిస్థితి చూస్తే తాటి ముంజలు కూడా రానురాను దొరకవేమో అనిపిస్తోంది. కోసేవారు లేక.. గ్రామాల్లో గీత కార్మికులు తగ్గిపోతున్నారు. గౌడ కుటుంబాలు ఉన్నా తాటి చెట్లు ఎక్కేవారు తగ్గిపోతున్నారు. ఒకప్పుడు ఊళ్లో ప్రతీ గౌడ కుటుంబంలో ఒకరిద్దరు గీత కార్మికులు ఉండేవారు. ఇప్పుడు ఊరికి కూడా ఇద్దరు ముగ్గురు మించి ఉండడం లేదు. దీంతో కల్లు గీసేవారు, తాటి ముంజలు కోసేవారు తగ్గిపోతున్నారు. సీజనల్‌గా తాటి ముంజలు అమ్మేవారు ఇబ్బంది పడుతన్నారు.

పెరుగుతున్న ధర.. తాటి ముంజలు కోసేవారు తగ్గిపోవడంతో తాటి ముంజల ధర కూడా పెరుగుతోంది. ఊళ్లో ఉండే ఇద్దరు ముగ్గురు గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కి ముంజలు కోసి ఇవ్వడానికి డబ్బులు తీసుకుంటున్నారు. ఒకప్పటిలా ఫ్రీగా కోసి ఇవ్వడం లేదు. దీంతో వాటిని మార్కెట్‌కు, ఊళ్లకు తీసుకువచ్చి అమ్మేవారు ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ఒకప్పుడు రూపాయి, రెండు రూపాయలు ఉన్న ముంజలు ఇప్పుడు పది రూపాయలకుపైగా పలుకుతోంది. ముంజలు తీయడం ఇబ్బందే.. ఇక గీత కార్మికులు తాటికాయలు మాత్రమే కోసి ఇస్తున్నారు. ముంజలు తీయడం లేదు. దీంతో వాటిని అమ్మేవారే అమ్మే స్థలంలోనే కోసి ఇస్తున్నారు. గీత కార్మికులు నేర్పరితో కోయడం వలన సులభంగా ముంజలు తీస్తారు. కానీ మహిళలు ఒక కాయ కోడానికి ఐదు నిమిషాలు పడుతుంది. దీంతో కొనేవారు వేచి ఉండలేక వెళ్లిపోతున్నారు. నాణ్యత కూడా దెబ్బతింటోంది.

# రాత్రి అన్నం తినడం మానేస్తున్నారా?

ప్రస్తుత రోజుల్లో అధిక బరువు పెద్ద సమస్యగా మారుతుంది. బరువు ఎలా తగ్గాలి అని చేయని పనులు ఉండవు కొందరు. ఇందులో భాగంగానే కొందరు రాత్రి పూట భోజనం చేయడం మానేస్తారు.రాత్రి పూట అధికంగా ఆహారం తీసుకుంటే బరువు పెరుగుతారు అని చెబుతుంటారు నిపుణులు. దీంతో కొందరు మొత్తానికే ఆహారాన్ని తీసుకోకుండా ఉంటున్నారు. కానీ దీని వల్ల చాలా సమస్యలు వస్తాయట. ఇంతకీ రాత్రి భోజనం చేయకపోవడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఓ సారి తెలుసుకోండి. సాధారణంగా ఉదయం మధ్యాహ్నం కంటే రాత్రిళ్లు తక్కువ ఆహారం తీసుకోవాలి అని చెబుతుంటారు నిపుణులు. రాత్రి శరీరానికి శ్రమ ఉండదని ఈ సలహా ఇస్తారు. బిజీ లైఫ్ లో రాత్రి పది తర్వాత భోజనం చేసే వారి సంఖ్య మరింత



పెరుగుతుంది. దీంతో తినగానే వెంటనే నిద్ర పోయే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. దీనివల్ల ఊబకాయం, డయాబెటిస్ వంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కానీ రాత్రి తినకుండా ఉండటం కూడా మంచిది కాదు. దీనివల్ల ఎన్నో సమస్యలు వస్తాయట. రాత్రి పూట పూర్తిగా ఆహారం తీసుకోకుండా ఉండడం ప్రమాదకరం. దీనివల్ల ఇన్సులిన్ స్థాయిలు క్షీణిస్తాయి. తద్వారా శరీరంపై తీవ్ర ప్రభావం ఏర్పడుతుంది. రాత్రిపూట ఆహారం తీసుకోకపోతే గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు పెరుగుతాయట. దీనివల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. అలాగే అల్సర్, ఎసిడిటీ వంటి సమస్యలు కూడా మొదలవుతాయి అంటున్నారు నిపుణులు. రాత్రిళ్లు తక్కువ ఆహారం తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్య ఉండదు. పైగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది కానీ పూర్తిగా ఆహారం తీసుకోవడం మానేస్తే చాలా సమస్యలు మాత్రం ఎదుర్కోవాల్సి వస్తుంది. గుండెలో మంట, పుల్లని త్రేన్పులు వంటి సమస్యలు వచ్చే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది అని చెబుతున్నారు నిపుణులు. మరి తెలుసుకున్నారు కదా ఆహారం సరిగా తీసుకోకపోతే ఎలాంటి సమస్యలు వస్తాయో.. ఇప్పుడు అయినా మీ డైట్ ను మార్చుకోండి.

# వేసవి నుంచి కాపాడుకోవాలంటే ఇవి తినాల్సిందే..

వేసవి కాలంలో శరీరం ఎక్కువగా డీహైడ్రేట్ అవుతూ ఉంటుంది. ఈ ఎండలకు తట్టుకోవడం కష్టమే.దీంతో శరీరానికి చాలా నీరు అందించాలి. ఈ వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఇప్పుడు చెప్పుకోబోయే కొన్ని పండ్లను తీసుకుంటే మీరు ఈ ఎండాకాలంలో సేఫ్. కొబ్బరి నీళ్లలో ప్రోటీన్లు, విటమిన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. దీంతో ఈ కొబ్బరి నీళ్లు తీసుకుంటే శరీరం ఎప్పుడూ కూడా డీహైడ్రేట్ అవకుండా కాపాడుకోవచ్చు. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. అందుకే వీటిని ఎండాకాలంలో ఎక్కువ తీసుకోవాలి.కీరదోసలో కూడా 95 శాతం నీరే ఉంటుంది. అందుకే ఈ కీరదోసను తినడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గదు. తియ్యగా ఉండే కర్బూజ పండ్లు అందరికీ ఇష్టమే. దీనివల్ల లవణాలు అందుతాయి.



ఇక వేసవి తాపం నుంచి బయటపడవచ్చు. బొప్పాయి పండ్లలో కూడా నీటి శాతం అధికంగా ఉంటుంది. ఈ పండ్లను వేసవిలో తింటే వేసవిలో వచ్చే రుగ్మతల నుంచి దూరం అవవచ్చు. స్ట్రాబెర్రీలు తింటే కూడా శరీరం డీహైడ్రేట్ అవదు. దీనివల్ల వేసవిలో కావలసిన నీరు అందుతుంది. అలసట ఉండదు.ఇప్పుడు చెప్పుకోబోయే పండు పేరు వింటే నోరు ఊరుతుంది. ఎందుకంటే అది మ్యాంగో కాబట్టి..మ్యాంగో తినడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి. ఇది ప్రేగు వ్యాధులకు వ్యతిరేకంగా జీర్ణాశయానికి సహాయపడుతుంది. కాలేయ ఆరోగ్యానికి కూడా అది మేలు చేస్తుంది.

# వట్టివేర్ల గురించి ఈ నిజాలు తెలుసా?

వట్టివేర్లు.. గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. వీటినే ఖుస్ అని అంటారు. ఇవి ఒక రకమైన సువాసన వచ్చే పొడవైన గడ్డి మొక్క వేర్లు. సంప్రదాయ పద్ధతుల్లో ఈ గడ్డి మొక్క వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. మొక్క కంటే వేర్ల వల్ల ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయి. అయితే మనలో చాలా తక్కువ మందికి మాత్రమే ఈ వేర్లు గొప్పవనీ, మంచివనీ తెలుసు. కానీ వీటిని ఎలా వాడాలో సరిగా తెలియదు. అదెలాగో తెలిస్తే కచ్చితంగా వీటిని కొంటారు. ఇదేమీ పెద్ద సీక్రెట్ కాదు. ఒక మట్టి కుండలో తాగు నీరు పోసి అందులో వట్టి వేర్లను వెయ్యాలి. వేర్లు నీటిలో పూర్తిగా మునగాలి. ఇలా కొన్ని గంటలు ఉంచాలి. ఆ తర్వాత నీటిని వడగట్టి ఆ నీటిని తాగితే చాలు. వట్టి వేర్లు నీటిని చల్లబరుస్తాయి. అంతేకాదు శరీరంలో వేడిని తగ్గిస్తాయి. చలవ చేస్తాయి. ఇవి సహజసిద్ధంగా విష వ్యర్థాలు, విష సూక్ష్మక్రిములతో పోరాడతాయి. శరీరంలో వేడిని తగ్గించడమే కాదు బాడీకి ఉపశమనం కలిగిస్తాయి. మానసికంగా కూడా హాయిగా ఉంటుంది. బ్రెయిన్ కణాలు చల్లగా అవుతాయి. కోపం, ఆవేశం తగ్గేందుకు ఈ వేర్లు కొంత వరకూ



సహాయపడతాయి. వట్టి వేర్ల నుంచీ వచ్చే తైలం కూడా చాలా మంచిది. ఇది విడిగా మార్కెట్లలో దొరుకుతుంది. లేదా, ఈ కామర్స్ సైట్లలో లభిస్తాయి. 50 గ్రాముల వేర్లు రూ.80 దాకా ఉంటాయి. ఇందులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి. ఈ ఆయిల్‌ని చర్మం, జుట్టుకి వాడినప్పుడు ఇది మొత్తం క్లీన్ చేస్తుంది. నురగలా వచ్చి శుభ్రపడుతుంది. మనం వాడేసిన వట్టి వేర్లను పారేయడం కామన్. అయితే కొన్ని కంపెనీలు ఈ వేర్లను మ్యాట్స్ లేదా పరుపుల తయారీకి వాడుతున్నాయి. ఈ పరుపులపై పడుకుంటే చల్లగా మనస్శాంతిగా ఉంటుంది. ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.

# గిల్‌కి ఎసరుపెట్టిన హార్దిక్ ఫ్రెండ్..

**600 పరుగులు కొట్టినా...**



ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ ఓవైస్ షా.. కెఎల్ రాహుల్ గురించి కీలక ప్రకటన చేశాడు. రాబోయే మ్యాచ్‌లలో పరుగుల పరంగా కెఎల్ రాహుల్.. శుభ్‌మన్ గిల్‌ను మించి పోతాడని సంచలన కామెంట్స్ చేశాడు. ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది టీమిండియా. ఈ సిరీస్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ రాణించగా.. టీమిండియా బ్యాటింగ్‌కు వీరే పిల్లర్స్. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ ఓవైస్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే మ్యాచ్‌లలో రాహుల్ పరుగుల వరద పారిస్తాడని.. గిల్‌ను దాటేస్తాడని జోస్యం చెప్పాడు. 'రాహుల్ ఇప్పటికీ కోహ్లీ నీడలోనే ఉన్నాడు. రాహుల్, కోహ్లీ బ్యాటింగ్ చేసేటప్పుడు.. అందరికీ కోహ్లీనే సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్. అప్పుడూ రాహుల్‌ను విస్మరించారు. ఇప్పుడూ అదే తీరు. ఓ పాడ్‌కాస్ట్‌లో ఓవైస్ షా మాట్లాడుతూ.. అటు ఫ్యాన్స్.. ఇటు టీమిండియా.. ఇప్పటిదాకా రాహుల్‌ను విస్మరించారు. అయితే కోహ్లీ రిటైర్మెంట్‌తో రాహుల్‌కు ఇప్పుడు పేరు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. విరాట్ కోహ్లీ లేకుండా ఇది మొదటి సిరీస్. అవును! శుభ్‌మన్ గిల్ చాలా బాగా రాణించాడు. అయితే అతడు ఎక్కువకాలం ఈ ఫామ్ కొనసాగించలేడు. భారత బ్యాటింగ్ లైనప్‌లో రాహుల్ అత్యుత్తమ బ్యాట్స్‌మెన్. అతని టెక్నిక్ కూడా అద్భుతమైనది. 10 నుంచి 15 మ్యాచ్‌ల తర్వాత కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్‌ను అధిగమిస్తాడని భావిస్తున్నాను. రాబోయే 12 నెలల్లో మనం దీనిని ఆశించవచ్చునని అన్నారు. శుభ్‌మన్ గిల్ గురించి చెప్పాలంటే.. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను మూడు మ్యాచ్‌ల్లో 101.17 సగటుతో 607 పరుగులు చేశాడు. టెస్ట్ సిరీస్‌లో గిల్ రెండు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించాడు. కెఎల్ రాహుల్ మూడు మ్యాచ్‌ల్లో 62.50 సగటుతో 375 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌తో ఇంకా రెండు టెస్టు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లు మరిన్ని పెద్ద స్కోర్లు చేయవచ్చునని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



# ఇంగ్లాండ్‌తో కీలక పోరు.. టీమిండియాకు గుడ్ న్యూస్..

భారత్ ఇంగ్లాండ్ నాలుగో టెస్టుకు ఇంకా వారం రోజుల సమయం ఉంది. మూడో టెస్టులో ఓటమితో కసి మీదున్న టీమిండియా నాలుగో టెస్టులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. దీనికి సంబంధించి ఇప్పటినుంచే వ్యూహాలు రచిస్తుంది. అయితే ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడటంపై సస్పెన్స్ నెలకొంది. దీనికి సంబంధించి ఓ కీలక అప్‌డేట్ వచ్చింది. భారత్ ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ ఈ నెల 23నుంచి ప్రారంభం కానుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మూడో టెస్టులో ఓడిపోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో గెలవాలనే పట్టుదలతో ఉంది. ఇప్పటివరకు రెండు జట్ల మధ్య మూడు టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇంగ్లాండ్ 21తో ఆధిక్యంలో ఉంది. అందువల్ల, సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే మాంచెస్టర్ టెస్ట్ గెలవడం భారత్‌కు చాలా ముఖ్యం. దీంతో భారత్ గెలుపు వ్యూహాలను రచిస్తోంది. ఈ కీలకమైన మ్యాచ్‌కు స్టార్ బౌలర్ బుమ్రా అందుబాటులో ఉంటాడా..? లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. దీనికి సంబంధించి ఓ కీలక అప్ డేట్ వచ్చింది. జస్ప్రీత్ బుమ్రా మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతారని తెలుస్తోంది. ఈ సిరీస్‌కు బుమ్రాను ఎంపిక చేసేటప్పుడే.. అతడు మూడు టెస్టులకు మాత్రమే అందుబాటులో ఉంటాడని బీసీసీఐ తెలిపింది. భవిష్యత్తు మ్యాచులను దృష్టిలో ఉంచుకుని అతడికి రెస్ట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో ఫస్ట్ మ్యాచ్ ఆడిన బుమ్రా రెండో మ్యాచుకు రెస్ట్ తీసుకున్నాడు. మళ్లీ మూడో మ్యాచ్ ఆడిన బుమ్రా.. నాలుగో మ్యాచుకు రెస్ట్ తీసుకోవాలి. కానీ ఈ మ్యాచ్ కీలకం కావడంతో అతడు ఆడతారని సమాచారం. ఈ టెస్టుకు ఇంకా వారం రోజుల టైమ్ ఉండడంతో బుమ్రాను రంగంలోకి దించాలని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా అందుబాటులో ఉండటం బౌలింగ్ విభాగం మరింత బలంగా మారుతుంది. ఈ సిరీస్‌లో టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో బుమ్రా రెండవ స్థానంలో ఉన్నాడు. అతను రెండు టెస్టులలో 12 వికెట్లు పడగొట్టాడు. మొదటి స్థానంలో ఉన్న సిరాజ్ మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 13 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లాండ్‌లో ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో జస్ప్రీత్ బుమ్రా 24.97 సగటుతో 49 వికెట్లు పడగొట్టాడు. ఇందులో, అతను నాలుగు సార్లు ఐదు వికెట్లు కూడా పడగొట్టాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌లో భారత్ గెలవడంతో బుమ్రా కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

# ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్‌ను మోసం చేసిన పాక్ ప్రభుత్వం



పాకిస్తాన్ ఒలింపిక్ జావెలిన్ త్రో స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్, తన విజయం తర్వాత పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రికార్డు స్థాయిలో జావెలిన్ విసిరి నీరజ్ చోప్రాను ఓడిరచి స్వర్ణం సాధించిన నదీమ్‌కు నగదు బహుమతులు అందినప్పటికీ, ప్రకటించిన భూ ప్లాట్ల హామీలు మాత్రం ఉత్తుత్తివేనని ఆయన స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్ 2024లో పాకిస్తాన్‌కు స్వర్ణ పతకాన్ని అందించిన ఒలింపిక్ హీరో అర్షద్ నదీమ్, తమ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వర్ణం గెలిచిన తర్వాత ప్రభుత్వం ఇచ్చిన ముఖ్యమైన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని నదీమ్ బహిరంగంగానే విమర్శించారు. ఆయన విజయం దేశవ్యాప్తంగా సంబరాలు నింపినప్పటికీ, ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. గత ఆగస్టులో స్టేడ్ డి ఫ్రాన్స్‌లో 92.97 మీటర్ల రికార్డు దూరం జావెలిన్ విసిరి, పాకిస్తాన్‌కు ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో మొట్టమొదటి ఒలింపిక్ స్వర్ణాన్ని అందించిన అర్షద్ నదీమ్, ఈ పోటీలో భారత్ స్టార్ నీరజ్ చోప్రా (రజతం)ను ఓడిరచి చరిత్ర సృష్టించాడు. అతని విజయం తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ సంస్థలు భారీ నగదు బహుమతులు, భూ ప్లాట్‌లతో సహా అనేక రివార్డులను ప్రకటించాయి. అయితే, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అర్షద్ నదీమ్ మాట్లాడుతూ.. తనకు ప్రకటించిన అన్ని నగదు బహుమతులు అందినప్పటికీ, ప్రభుత్వం ఇస్తామన్న ప్లాట్ల హామీలు మాత్రం ఒట్టి మాటలుగానే మిగిలిపోయాయని వెల్లడిరచాడు. "నాకు ప్రకటించిన బహుమతులలో అన్ని ప్లాట్ హామీలు అబద్ధమే, అవి నాకు అందలేదు. అవి కాకుండా ప్రకటించిన అన్ని నగదు బహుమతులు నాకు వచ్చాయి" అని ఆయన తెలిపారు. ఒక సామాన్య కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నదీమ్ నిరాశను ఎంతోమంది అర్థం చేసుకున్నారు. పంజాబ్‌లోని మియాన్ చన్ను అనే చిన్న పట్టణంలో పుట్టి పెరిగిన నదీమ్ సాధారణ కుటుంబానికి చెందినవాడు. అతని తండ్రి ఒక నిర్మాణ కార్మికుడు, ఇప్పటికీ కుటుంబానికి ప్రధాన సంపాదనదారు. కష్టపడి ప్రాక్టీస్ చేసి, దేశానికి బంగారు పతకం సాధించిన క్రీడాకారుడికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం అర్షద్ నదీమ్ రాబోయే టోర్నమెంట్‌లపై దృష్టి సారించాడు. ఈ సెప్టెంబర్‌లో టోక్యోలో జరగనున్న ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కోసం ఆయన ప్రస్తుతం ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. "నా దృష్టి అంతా నా మీదనే ఉంది, అది కాకుండా, మా వద్ద ట్రైనింగ్ కోసం వచ్చే ఏ యువకుడికైనా మేము ట్రైనింగ్ ఇస్తాము, ఈ ట్రైనింగ్ నా కోచ్ సల్మాన్ బట్ ఇస్తాడు" అని ఆయన చెప్పుకొచ్చాడు. టోక్యో ఛాంపియన్‌షిప్‌కు ముందు ఆగస్టు 16న పోలాండ్‌లోని సిలెసియాలో జరిగే డైమండ్ లీగ్ మీట్‌లో అర్షద్ నదీమ్ నీరజ్ చోప్రా పోటీకి మరో అధ్యాయం తెర లేవనుంది. ఈ ఇద్దరు దిగ్గజ జావెలిన్ త్రోయర్‌ల మధ్య పోరును చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# దీప్తి మెరువగా..! తొలి వన్డేలో భారత్ విజయం



ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (62 నాటౌట్, 64 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్ధ సెంచరీతో రాణించగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో భారత మహిళలు 4 వికెట్ల తేడాతో గెలుపొందారు. 259 పరుగుల ఛేదనలో ఓపెనర్లు ప్రతిక రావల్ (36, 51 బంతుల్లో 3 ఫోర్లు), స్మృతీ మంధాన (28, 24 బంతుల్లో 5 ఫోర్లు) సహా హర్లీన్ డియోల్ (27, 44 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (17) నిష్క్రమణతో 124/4తో భారత్ ఒత్తిడిలో పడిరది. ఈ సమయంలో జెమీమా రొడ్రిగస్ (48, 54 బంతుల్లో 5 ఫోర్లు)తో కలిసి దీప్తి శర్మ (62 నాటౌట్) అద్భుత భాగస్వామ్యం నిర్మించింది. రిచా ఘోష్ (10) నిరాశపరిచినా.. అమన్జోత్ కౌర్ (20 నాటౌట్, 14 బంతుల్లో 3 ఫోర్లు) తోడుగా దీప్తి శర్మ లాంఛనం ముగించింది. 48.2 ఓవర్లలో 6 వికెట్లకు భారత్ 262 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ మహిళలు 50 ఓవర్లలో 6 వికెట్లకు 258 పరుగులు చేశారు. సోఫి (83, 92 బంతుల్లో), అలైస్ (53, 73 బంతుల్లో 2 ఫోర్లు), నటాలీ (41, 52 బంతుల్లో 5 ఫోర్లు) రాణించారు. భారత బౌలర్లలో క్రాంతి గౌడ్ (2/55), స్నే%ప%్ష రానా (2/31) మెరిశారు. ఛేదనలో మెరిసిన దీప్తి శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో భారత్ 10 ఆధిక్యం సాధించింది. భారత్, ఇంగ్లాండ్ మహిళల రెండో వన్డే శనివారం లార్డ్స్‌లో జరుగనుంది.

# ఇప్పటికైనా తీరు మారాలి

ఒకప్పుడూ ప్రపంచ క్రికెట్‌లో ఎదురులేని శక్తిగా కొనసాగిన వెస్టిండీస్ జట్టు కొన్నేళ్లుగా వరుస ఓటములతో పతనావస్థకు చేరుకుంది. టి20 ఫార్మాట్‌లో తప్పిస్తే వన్డేలు, టెస్టులలో విండీస్ ఆట రోజురోజుకు తీసికట్టుగా తయారవుతోంది. 70, 80 దశకాల్లో ప్రపంచ క్రికెట్‌ను శాసించిన విండీస్ 90 దశకానికి వచ్చే సరికి బలహీనంగా మారింది. అయితే బ్రియాన్ లారా, చందర్‌పాల్, క్రిస్ గేల్, శర్వాణ్ వంటి ఆటగాళ్ల వల్ల కాస్త పర్వాలేదనిపించింది. కానీ రెండు దశాబ్దాలుగా విండీస్ ఆట తీరు చాలా ఘోరంగా తయారైంది. తొలి వన్డే వరల్డ్‌కప్‌లు గెలిచి మూడోసారి కూడా ఫైనల్‌కు చేరిన విండీస్ ఇటీవల కాలంలో మెగా టోర్నమెంట్‌కు అర్హత కూడా సాధించలేక పోయిందంటే దాని ఆటతీరు ఎంతగా పడిపోయిందో ఊహించుకోవచ్చు. తాజాగా ఆస్ట్రేలియాతో జమైకా వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 27 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని చవిచూసింది. 204 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన విండీస్ ఆస్ట్రేలియా బౌలర్ల ధాటికి ఎదురు నిలువలేక తక్కువ స్కోరుకే కుప్పకూలింది. ఇది ప్రపంచ టెస్టు క్రికెట్‌లోనే రెండో అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. వివ్ రిచర్డ్, క్లైవ్ లాయిడ్, గ్యారీ సోబర్స్, డెస్మండ్ హేన్స్, గార్డెన్ గ్రినిడ్జ్, కోట్నో వాల్ష్, మాల్కమ్ మార్షల్, అంబ్రోస్, బ్రియాన్ లారా, చందర్‌పాల్, కార్ల్ హూపర్, బెంజిమన్ వంటి ఆటగాళ్లతో కూడిన విండీస్ చాలా ఏళ్ల పాటు ప్రపంచ క్రికెట్‌ను శాసించింది. అయితే ఈ ఆటగాళ్లు ఒక్కొక్కరూ జట్టుకు దూరం కావడంతో విండీస్ క్రికెట్ పతనం కావడం ప్రారంభమైంది. విండీస్ ఆట ఎంత దుస్థికి చేరిందంటే అది వరల్డ్‌కప్ వంటి టోర్నమెంట్‌కు అర్హత కూడా సాధించలేక పోతోంది. అఫ్గానిస్థాన్, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్, ఐర్లాండ్, ఒమన్ వంటి చిన్న దేశాలు సయితం మెగా టోర్నీకి అలవోకగా అర్హత సాధిస్తుండగా విండీస్ మాత్రం వరల్డ్‌కప్‌కు నేరుగా అర్హత సాధించలేక పోతోంది.

# 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపులు

- స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు
- పాఠశాల తరగతి గదుల్లో పేలుడు పరికరాలంటూ బెదిరింపు మెయిల్స్
- పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో పెట్టినట్లు లేఖ
- ఢిల్లీలో బెదిరింపు మెయిల్స్ రావడం వారంలోనే ఇది మూడోసారి




దేశ రాజధాని ఢిల్లీలోని 20కి పైగా పాఠశాలలకు ఢిల్లీలో ఈ రోజు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో ఆయా స్కూళ్ల వద్ద బాంబు స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహిస్తున్నాయి. బాంబు బెదిరింపు మెయిల్ వచ్చిన స్కూళ్లలో సివిల్ లైన్స్‌లోని సెయింట్ గ్జావియర్స్, పశ్చిమ్ విహార్‌లోని రిచ్‌మండ్ గ్లోబల్ స్కూల్, రోహిణిలోని అభినవ్ పబ్లిక్ స్కూల్, ద సావిరిన్ స్కూల్ ఉన్నాయి. పోలీసుల కథనం ప్రకారం, బాంబు బెదిరింపు లేఖలో... "హాలో. నేను పాఠశాల తరగతి గదుల్లో అనేక పేలుడు పరికరాలను (ట్రినిట్రోటోలుయెన్) ఉంచానని మీకు తెలియజేస్తున్నాను. పేలుడు పదార్థాలను నల్లటి ప్లాస్టిక్ సంచులలో చాలా జాగ్రత్తగా దాచిపెట్టాను. మీలో ప్రతి ఒక్కరినీ నేను ఈ ప్రపంచం నుంచి తుడిచివేస్తాను. ఒక్క ఆత్మ కూడా బ్రతకదు. నేను ఆ వార్తలను చూసినప్పుడు సంతోషంగా నవ్వుతాను. తల్లిదండ్రులు పాఠశాలకు రావడం.. వారి పిల్లల ఛిద్రమైన శరీరాలను చూసి ఏడవడం చూస్తాను. మీరందరూ బాధపడటానికి అర్హులు. నాకు నిజంగా నా జీవితం అసహ్యమే. తర్వాత నేను ఆత్మహత్య చేసుకుంటాను. నా గొంతు కోసుకుంటాను, నా మణికట్టును కోసుకుంటాను. నాకు నిజమైన సహాయం ఎప్పుడూ అందలేదు. మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు ఇలా ఎవరూ పట్టించుకోలేదు. ఎవరూ పట్టించుకోరు కూడా. నిస్సహాయ మానవులకు మందులు ఇవ్వడం గురించి మాత్రమే మీరు శ్రద్ధ వహిస్తారు. ఆ మందులు మీ అవయవాలను నాశనం చేస్తాయని, బరువు పెరగడానికి కారణమవుతాయని మనోరోగ వైద్యులు మీకు ఎప్పుడూ చెప్పరు. మానసిక మందులు వారికి సహాయపడతాయని మీరు ప్రజలను ఆలోచించేలా చేస్తారు. కానీ వారు అలా చేయరు. వారు అలా చేయరనడానికి నేను ప్రత్యక్ష రుజువును. మీరందరూ దీనికి అర్హులు. మీరు నాలాగే బాధపడటానికి అర్హులు" అని లేఖలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, బుధవారం కూడా సుమారు ఏడు స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఢిల్లీలో బెదిరింపు మెయిల్స్ రావడం వారంలోనే ఇది మూడోసారి. మంగళవారం ఉదయం నార్త్ క్యాంపస్‌లో ఉన్న సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ, ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి.

# జడ్జిల కమిటీ నివేదికను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు జస్టిస్ యశ్వంత్ వర్మ



**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని తన ఇంట్లో భారీగా నోట్ల కట్టలను గుర్తించిన కేసులో .. అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ ఇవాళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆయన సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో మార్చి 14వ తేదీన అతని ఇంటిలో భారీగా నోట్ల కట్టలు బయటపడిన వచ్చిన విషయం తెలిసిందే. పంజాబ్, హర్యా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన కమిటీ ఓ నివేదికను మే 4వ తేదీన రిలీజ్ చేసింది. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో క్యాష్ ఉన్నట్లు ఆ కమిటీ పేర్కొన్నది. ఆ రిపోర్టు ఆధారంగా వర్మను తొలగించాలని అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా మే 8వ తేదీన రాష్ట్రపతి, ప్రధానిని కోరారు. తనను తొలగించాలని జస్టిస్ ఖన్నా చేసిన ప్రతిపాదన రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ వర్మ తన పిటీషన్‌లో తెలిపారు. జడ్జీలపై జరిగిన ఇన్‌హౌజ్ దర్యాప్తు తీరును జస్టిస్ వర్మ ప్రశ్నించారు. సమాంతర రాజ్యాంగ వ్యవస్థను క్రియేట్ చేసి విచారణ సాగించినట్లు జస్టిస్ వర్మ ఆరోపించారు. 1968 జడ్జీల రక్షణ చట్టం ప్రకారం ఇన్‌హౌజ్ దర్యాప్తు జరగలేదని ఆయన పేర్కొన్నారు.

అధికారిక ఫిర్యాదు లేకుండానే విచారణ చేపట్టడం అక్రమమని ఆయన అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే తనపై ఆరోపణలు చేసినట్లు చెప్పారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో మార్చి 14వ తేదీ రాత్రి 11.35 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు ఆయన ఢిల్లీ హైకోర్టు జడ్జీగా ఉన్నారు. ఆయన స్టోర్‌రూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ఆర్పేందుకు ఫైరింజన్లు అక్కడకు చేరుకున్నాయి. 15 నిమిషాల్లోనే ఆ మంటల్ని ఆర్పేశారు. అయితే ఆ స్టోర్‌రూమ్ నుంచి గుర్తు తెలియని నగదును రికవరీ చేశారు. మంటల్లో కాలిపోతున్న నోట్ల కట్టలకు చెందిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి . ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



# అక్టోబర్ నెలలో విశ్వంభర ?

ఎదురు చూసి చూసి అలసిపోయిన మెగా ఫ్యాన్స్ కి ఊరట కలిగిస్తూ విశ్వంభర విడుదలకు రంగం సిద్ధమవుతోంది. అధికారికంగా ప్రకటన రాలేదు కానీ చాలా నెలలుగా మీడియా కెమెరాకు దూరంగా ఉన్న దర్శకుడు వశిష్ట ఎట్టకేలకు బయటికి వచ్చాడు. ఇంటర్వ్యూల రూపంలో తన మనసులో మాటలు బయటపెడుతున్నాడు. ఇంకొక్క స్పెషల్ సాంగ్ మాత్రమే బ్యాలన్స్ ఉన్న నేపథ్యంలో దాన్ని జూలై 25 నుంచి మొదలుపెట్టి గుమ్మడికాయ కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. అక్టోబర్ లో రిలీజవుతుందనే సంకేతం ఇచ్చాడు. పక్కాగా కాదు కానీ ఫైనల్ అవుట్ పుట్ సంతృప్తికరంగా వస్తే అప్పుడు లాక్ చేస్తామని అన్నాడు. సిజి వర్క్స్ వల్లే విశ్వంభర ఆలస్యమయ్యిందని ఒప్పుకున్న వశిష్ట బెస్ట్ క్వాలిటీ కోసం ఇంత కష్టపడ్డామని చెప్పుకొచ్చాడు. ఈ సంగతి కాసేపు పక్కనపెడితే సెప్టెంబర్ లో విశ్వంభర రావొచ్చని జరిగిన ప్రచారానికి దీంతో చెక్ పడినట్టే. ఓజి, అఖండలో ఏదో ఒకటి తప్పుకుంటే ఆ స్థానంలో మెగా మూవీ వస్తుందనే గాసిప్ గట్టిగానే తిరిగింది. అయితే అప్పటికంతా వర్క్స్ పూర్తయ్యేలా లేకపోవడంతో అక్టోబర్ బెస్ట్ ఆప్షన్ గా భావిస్తున్నారు కాబోలు. ఆ నెలలో ఇప్పటిదాకా అఫీషియల్ గా లాక్ చేసుకుంది సిద్ధూ జొన్నలగడ్డ తెలుసు కదా ఒకటే. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా కూడా ఆ ఆప్షన్ వైపు చూస్తోంది. కాంతార ఫస్ట్ వీక్ లోనే వచ్చేస్తుంది. ఇప్పటికి క్లారిటీ దొరికినా విశ్వంభర ఖచ్చితంగా అక్టోబర్ లోనే వస్తుందన్న గ్యారెంటీ లేదు. ఎందుకంటే ఫైనల్ కట్ అయ్యాక చిరంజీవితో పాటు టీమ్ మొత్తం సంతృప్తి చెందాలి. పైగా వసిష్ఠ చెప్పిన ప్రకారం కొత్త కొత్త లోకాలు, అల్లావుద్దీన్ తరహా పాత్రలు, విచిత్ర ప్రాణుల విన్యాసాలు ఇలా బోలెడు సరంజామా ఉంది.



# కూలీ వదలబోతున్న బ్రహ్మాస్త్రం

అభిమానులే కాక సగటు ప్రేక్షకుల్లోనూ విపరీతమైన ఎగ్జైట్ మెంట్ కలిగిస్తున్న కూలి ప్రమోషన్ల పరంగా ఏ అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా తెలుగు మార్కెట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టి వార్ 2కి మరింత టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు ఏం చేయాలో అంతా చేస్తోంది. అందులో భాగంగానే జూలై 22 హైదరాబాద్ లో సాంగ్ లాంచ్ ఈవెంట్ ఫిక్స్ చేసుకుంది. భాగ్యనగరంలో మొదటిసారి అనిరుధ్ రవిచందర్ లైవ్ కన్సర్ట్ చేయబోతున్నాడు. ముందస్తు అంచనాల ప్రకారం దీనికి పెద్ద ఎత్తున ఫ్యాన్స్ తరలి రాబోతున్నారు. వేడుక జరగబోతున్న క్వేక్ అరేనా సామర్థ్యం కన్నా రెట్టింపు రావొచ్చని నిర్వాహకులు లెక్క వేస్తున్నారు. ఇది బ్రహ్మాస్త్రం ఎందుకవుతుందంటే పబ్లిసిటీలో ఇప్పుడీ ఈవెంట్ చాలా కీలకం కానుంది. అనిరుద్ ప్రత్యక్షంగా ఇచ్చే వైబ్ మాములుగా ఉండదు. సాధారణంగా డబ్బింగ్ వెర్షన్లకు లైవ్ చేసేందుకు అతను ఒప్పుకోడు. కానీ రజనీకాంత్ సినిమా కావడం, యాభై కోట్ల డీలింగ్ తో తెలుగులో భారీ బిజినెస్ జరగడం లాంటి కారణాలు తనను మనసు మార్చుకునేందుకు ప్రేరేపించాయి. గతంలో దేవర కోసం నిర్మాత కళ్యాణ్ రామ్ చాలా ట్రై చేశాడు కానీ అనిరుద్ రాలేకపోయాడు. ఆ ఈవెంట్ వేరే రీజన్స్ వల్ల క్యాన్సిల్ కావడం ఇంకో కథ. అంతకు ముందు జెర్సీ, గ్యాంగ్ లీడర్, అజ్ఞాతవాసి వేటికీ కన్సర్ట్ చేయలేదు. అందుకే కూలి స్పెషల్ కానుంది. ఒక్కో పాట ఒక్కో రూపంలో అంచనాలు అంతకంతా పెంచుకుంటూ పోతున్న నేపథ్యంలో సాంగ్స్ ఊహించినట్టే చార్ట్ బస్టర్ కావడం ఫ్యాన్స్ ని ఆనందంలో ముంచెత్తుతోంది. ఇంకోవైపు కూలి మార్కెటింగ్ స్ట్రాటజీ వల్ల వార్ 2 ఇబ్బంది పడుతోంది.

# జనాల దృష్టిలో జూనియర్



విడుదల కాబోతున్న సినిమాల్లో జూనియర్ మీద పబ్లిక్ లో పెద్దగా బజ్ లేదు. నిర్మాణం జరుపుకుని నెలలు గడిచినప్పటికీ ఫైనల్ గా థియేటర్లలో అడుగు పెట్టబోతోంది. ప్రముఖ మైనింగ్ వ్యాపారవేత్త, ప్రజా ప్రతినిధి గాలి జనార్ధన్ రెడ్డి కొడుకు కిరిటీ హీరోగా పరిచయమవుతున్న ఈ మూవీకి ప్రధాన ఆకర్షణలు చాలా ఉన్నాయి. హీరోయిన్ శ్రీలీల వైరల్ వయ్యారి డాన్స్ ఆల్రెడీ వైరలయ్యింది. దేవిశ్రీ ప్రసాద్ మార్క్ పాట ఒకటి క్లిక్ అయితే ఆటోమేటిక్ గా ఆ చిత్రం మీద బజ్ రావడం గతంలో చాలాసార్లు చూశాం. అయితే నిన్న జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ వల్ల జనాల దృష్టిలో జూనియర్ పడ్డట్టు అయ్యింది. రాజమౌళి అతిథిగా రావడం, చాలా గ్యాప్ తర్వాత బొమ్మరిల్లు జెనీలియా రీ ఎంట్రీ ఇచ్చి వేడుకకు హాజరు కావడం, శ్రీలీల గ్లామర్ ప్లస్ స్పీచ్, దేవి హుషారైన ప్రసంగం, ఇతర సాంకేతిక నిపుణుల ఎలివేషన్లు మొత్తంగా ఈ వీడియోలన్నీ సోషల్ మీడియాలో బాగానే తిరుగుతున్నాయి. బాగా డౌన్ టు ఎర్త్ లా కనిపిస్తున్న కిరిటీ ఆశ ... నెంబర్లు చూడొచ్చు. లేదూ హిట్ టాక్ వస్తే బ్రేక్ ఈవెన్ టార్గెట్ చేసుకోవచ్చు. ఎటొచ్చి వచ్చే వారం హరిహర వీరమల్లు ఉన్న నేపథ్యంలో ఏం చేసినా ఏడు రోజుల్లో జరిగిపోవాలి. కొంత కాలంగా నిర్మాణానికి దూరంగా ఉన్న వారాహి చలన చిత్రం సాయి కొర్రపాటి నిర్మించడం వల్లే రాజమౌళి ఈ ఈవెంట్ కి వచ్చారనేది ఓపెన్ సీక్రెట్. ఇప్పుడు అందరి చూపు రేపు రాబోయే రిపోర్ట్స్ మీదే ఉన్నాయి. పెద్దగా పోటీ లేకపోవడంతో జూనియర్ కు బాక్సాఫీస్ వద్ద మంచి ఛాన్స్ దొరికింది. దాన్ని సరిగ్గా వాడుకుంటే మాత్రం కిరీటి టాలీవుడ్ తొలి అడుగు విజయవంతంగా పడుతుంది.

# 'హరిహర..' అద్భుతంగా ఉంటుంది



ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ నటించిన చిత్రం 'హరి హర వీరమల్లు'. నిర్మాత ఎ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ.దయాకర్‌రావు నిర్మిం చిన ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం.జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు.ఈనెల 24న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక నిధి అగర్వాల్ మీడియాతో మాట్లాడుతూ, 'దర్శకుడు క్రిష్ నా పాత్ర గురించి, కథ గురించి చెప్పినప్పుడే ఈ సినిమా చేయాలని డిసైడ్ అయ్యాను. అయితే అదృష్టం కొద్దీ పవర్‌స్టార్‌తో ఇంత గొప్ప సినిమాలో నటించే అవకాశం రావడమే కాకుండా.. పంచమి అనే శక్తివంతమైన పాత్ర కూడా లభించింది. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్‌కి, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు బాగుంటాయి. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో ఓ కల్పిత పాత్రను తీసుకొని ఈ కథ రాశారు. రాబిన్ హుడ్ తరహా పాత్రలో పవన్ కనిపిస్తారు. ఓ రకంగా ఇండియానా జోన్స్ సినిమాకి ఇండియన్ వెర్షన్ ఇది. దర్శకుడు జ్యోతి కృష్ణ సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిర్మాత ఎ.ఎం.రత్నం చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సినిమా చాలా అద్భుతంగా ఉంటుంది' అని తెలిపారు.

# పక్కా పైసా వసూల్ సినిమా



రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా తెరంగేట్రం చేస్తూ నటించిన చిత్రం 'జూనియర్'. రాధా కృష్ణ దర్శకుడు శ్రీశీలీల హీరోయిన్‌గా, జెనీలియా కీలక పాత్ర పోషించారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దర్శకుడు రాజమౌళి మాట్లాడుతూ,'నిర్మాత సాయి ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు మంచి కథతో ఒక చిన్న సినిమా చేస్తున్నారని అనుకున్నాను. కానీ చాలా పెద్ద సినిమా చేశారు. దేవి ఎప్పుడు కూడా తన మ్యూజిక్‌తో సినిమాని ఎలివేట్ చేస్తాడు. 'వైరల్ వయ్యారి' ఎంత వైరల్ అయిందో మళ్లీ దాని గురించి స్పెషల్‌గా చెప్పక్కర్లేదు. ఈ సినిమాని ఫస్ట్ డే చూడాలనే ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేయించిన సాంగ్ అది. పీటర్, సెంథిల్ ఇద్దరు కలిసి ఒక అబ్బాయి బాగా చేస్తున్నాడని చెబుతున్నారంటే కిరీటీకి అంతకంటే పెద్ద సర్టిఫికెట్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండదు. ఈ సినిమా కిరీటీని తప్పకుండా పెద్ద స్థాయికి వెళుతుంది. శ్రీలీల అద్భుతమైన డాన్సర్. దర్శకుడు రాధాకృష్ణ మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు కోసం కష్టపడ్డారు. ఇది పక్కా పైసా వసూల్ సినిమా' అని అన్నారు.

# చిన్న సినిమాలకు మద్దతు అవసరమే కానీ



ప్రాక్టికల్ గా చూసుకుంటే ప్రేక్షకులు ఎప్పుడూ చిన్నా పెద్దా అనే తారతమ్యం సినిమాల విషయంలో చూపించరు. కంటెంట్ నచ్చిందా టికెట్లు కొంటారు. నచ్చలేదా సాయంత్రానికే జెండా పీకేస్తారు. హీరో సత్యదేవ్ ఇవాళ జరిగిన పరదా రిలీజ్ డేట్ ఈవెంట్ లో మాట్లాడుతూ పెద్ద సినిమాలు రెండు మూడేళ్ళకు వస్తాయని, కానీ చిన్న చిత్రాలు ఇండస్ట్రీని నడిపిస్తాయని స్టేట్ మెంట్ ఇచ్చాడు. ఇది నిజమే. వారానికో మూడు నాలుగు రిలీజులు ఉండాలంటే స్టార్ హీరోల వల్ల కాదు. ఛోటా ప్రొడ్యూసర్లు, కొత్త దర్శకులు నడుం బిగించి తక్కువ ఖర్చుతో మూవీస్ తీస్తేనే సాధ్యమవుతుంది. వినడానికి బాగానే ఉంది కానీ ఇక్కడో కోణం చూడాలి. చిన్న సినిమాలు ఈ మధ్య కాలంలో క్వాలిటీ విషయంలో గాడి తప్పుతున్నాయి. కనీసం యావరేజ్ కూడా అనిపించుకోలేక చేతులు ఎత్తేస్తున్నాయి. మొన్న వచ్చిన ఓ భామ అయ్యో రామా లాంటివి ఈ సంవత్సరంలో చాలానే వచ్చాయి అలాగే కోర్ట్, మ్యాడ్ స్క్వేర్ లాంటి బ్లాక్ బస్టర్లను జనం ఆదరించిన వైనాన్ని మర్చిపోకూడదు. కాకపోతే పెద్ద సినిమాలు తీసుకొచ్చే రెవిన్యూ, వాటికున్న స్పాన్ వేరే లెవెల్. పుష్ప, దేవర, కల్కి, ఆర్ఆర్ఆర్ లాంటివి రికార్డులు బద్దలు కొట్టి వేల కోట్లు వసూలు చేశాయంటే దానికి కారణం విజువల్ గ్రాండియర్ నెస్. కళ్ళు చెదిరే ఖర్చుతో దర్శకులు ఆవిష్కరించిన సరికొత్త ప్రపంచాలు. కాబట్టి లేటవుతాయి. సత్యదేవ్ అన్నట్టు బడ్జెట్ చిత్రాలు వస్తూనే ఉండాలి. ఒకరకంగా థియేటర్ వ్యవస్థ బ్లాక్ అవ్వకుండా కాపాడేది ఇవే. కానీ నాణ్యత లేనప్పుడు ఎంత డబ్బులు పెట్టినా రిలీజ్ రోజు ఉదయానికే షోలు క్యాన్సిల్ చేసే పరిస్థితి తలెత్తవచ్చు. స్టార్ క్యాస్టింగ్ ఉన్నా లేకపోయినా కంటెంట్ తప్ప ఇంకేదీ జనాన్ని థియేటర్లకు రప్పించలేదు. పైగా అదుపు తప్పుతున్న టికెట్ రేట్లు, స్నాక్స్ ధరలు సామాన్యులను థియేటర్లకు దూరం చేస్తున్నాయి. వీటి మీద కూడా సీరియస్ గా దృష్టి పెట్టాలి. లేదంటే చేదు ఫలితాలు రిపీటవుతూనే ఉంటాయి. పదే పదే ఈ విషయం గురించే మాట్లాడుకోవాల్సి వస్తుంది.



# చలో... సిద్దిపేట" పోస్టర్ ఆవిష్కరణ

**-కరుణాపురంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం**


**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

సిద్దిపేటలో ఈ నెల 28న జరగనున్న తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల మహా గర్జన సభకు సంబంధించిన పోస్టర్‌ను ధర్మసాగర్ మండలంలోని కరుణాపురంలో శనివారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి నల్ల స్వామి ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ''తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి మహా గర్జన సభకు హాజరవుతున్నారు. ఇది రాష్ట్ర కార్మిక లోకానికి శుభ సూచక పరిణామం. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం, కనీస ఉపాధి అవకాశాల కోసం కార్మికులు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ ఆశయాల సాధనకు అవకాశం దక్కినట్టుంది'' అని తెలిపారు.

తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికులు అనేక ప్రమాదాల మధ్య పనిచేస్తూ, దేశ చరిత్రలో నిలిచే స్థాయిలో నైపుణ్యాన్ని ప్రదర్శించారని ఆయన గుర్తు చేశారు. కానీ, ఇప్పటికీ వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్య ధోరణి కొనసాగుతుందన్నారు.

భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డుకు గత 11 ఏళ్లుగా చైర్మన్ లేకపోవడం, బోర్డు నిధుల వినియోగంలో అక్రమాలు, పరీక్షల పేరిట చేసిన తప్పిదాలు తీవ్రంగా ప్రభావం చూపాయని విమర్శించారు. రాష్ట్రంలోని వేలాది కార్మికులు కనీస భద్రతలు లేకుండా జీవనం కొనసాగిస్తున్న పరిస్థితిని ఆయన గుర్తు చేశారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కార్మిక శాఖ మంత్రిగా వివేక్ వెంకట స్వామిని నియమించడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య, జనగామ జిల్లా అధ్యక్షుడు తుది అంజయ్య, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి భిక్షపతి, కరుణాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు జాన్ ఉపేందర్ పాల్గొన్నారు.

# సంక్రాంతికి వస్తున్నాం.. ఓటీటీ డీల్ కాకుండానే



ఈ ఏడాది థియేటర్ల దగ్గర జనాల జాతర తీసుకొచ్చిన సినిమా అంటే 'సంక్రాంతి కి వస్తున్నాం' అనే చెప్పాలి. సంక్రాంతి పండక్కి రిలీజైన ఈ చిత్రం అలా ఇలా ఆడలేదు. పోటీలో ఉన్న గేమ్ చేంజర్, డాకు మహారాజ్ లాంటి పెద్ద సినిమాలను వెనక్కి నెట్టి ఇది లీడర్‌గా మారింది. జనం విరగబడి చూశారీ చిత్రాన్ని. ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లతో ఔరా అనిపించింది. ఐతే జనం ఇంతగా కనెక్ట్ అయి బ్లాక్ బస్టర్ చేసిన సినిమాకు రిలీజ్ ముంగిట ఓటీటీ డీల్ జరగలేదట. ఈ విషయాన్ని వెంకటేష్ అన్న కొడుకు, నటుడు దగ్గుబాటి రానా ఒక ఇంటర్వ్యూలో చెప్పడం విశేషం. థియేటర్లకు వచ్చే జనం అంతకంతకూ తగ్గిపోతుండడం.. దీనికి అర్లీ ఓటీటీ డీల్స్ కారణం అవుతుండడం గురించి ఒక ఇంటర్వ్యూలో రానా మాట్లాడాడు. తన బాబాయి సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'కు రిలీజ్ ముంగిట డిజిటల్ డీల్ జరగలేదని ఈ సందర్భంగా రానా వెల్లడిరచాడు. అయినా అలాగే సినిమాను రిలీజ్ చేశారని.. జనం ఎగబడి చూశారని.. ప్రేక్షకుల్లో థియేటర్లకు వచ్చి సినిమా చూడడానికి ఇంత ఆసక్తి ఉందా అనిపించేలా ఈ చిత్రం ఆడిరదని రానా తెలిపాడు. ఇప్పటికే సినిమాల కోసం థియేటర్లకు రావడానికి ప్రేక్షకులు సిద్ధంగా ఉన్నారని.. వాళ్లను రప్పించే సినిమా తీయడం ముఖ్యమని రానా తెలిపాడు. ఈ సందర్భంగా రానా ఐఎండీబీలో తన టాప్ 5 బెస్ట్ వాచ్ లిస్ట్ కూడా చెప్పాడు. 'స్టార్ వార్స్' తన ఆల్ టైం ఫేవరెట్ అని రానా చెప్పాడు. మణిరత్నంకమల్ హాసన్‌ల 'నాయగన్'కు రానా సెకండ్ ప్లేస్ ఇచ్చాడు. ఇక హాలీవుడ్ మూవీ 'స్టార్ ఫేస్'ను తాను అదే పనిగా చూస్తూ ఉంటానని రానా తెలిపాడు. ఇంకా గ్లాడియేటర్, లాక్ స్టాక్ అండ్ టు స్మోకింగ్ బారెల్స్ తనకు ఆల్ టైం ఫేవరెట్ సినిమాలని రానా తెలిపాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in